# కరీంనగర్ వార్త




కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 19, మే 2023 16 పేజీలు


## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



2లో...

## అక్రమ లే అవుట్‌లపై ఉక్కు పాదం

2లో...

క్రయ, విక్రయాలపై నిషేధం విధించాలి

జూన్ 2 నాటికి మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇండ్లను సిద్ధం చేయాలి

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి

బద్ది పోచమ్మ ఆలయ పనులను వేగవంతం చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల, వేములవాడ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష























# అక్రమ లే అవుట్‌లపై ఉక్కుపాదం

మొదటి పేజి తురువాయి..

**సిరిసిల్ల బ్యూరో, మే 18, ప్రభాతవార్త :** సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో అక్రమ లే అవుట్‌లపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల పురోగతిపై మున్సిపల్, సెస్, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో అక్రమ లే అవుట్‌లపై చర్యలు తీసుకోవాలని, గుర్తించిన అక్రమ లే అవుట్ వివరాలను సబ్ రిజిస్ట్రార్‌కు పంపి వాటి క్రయి విక్రయాలపై నిషేదం వించాలని మున్సిపల్ కమిషనర్‌లు, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమ లే అవుట్ వేసిన స్థలంలో ప్రజలందరికి తెలిపేలా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయలన్నారు. పట్టణాలలో బిల్డర్స్, డెవలపర్‌లో సమావేశాలు నిర్వహించి అక్రమ లే అవుట్ వల్ల ప్రభుత్వానికి, కొనుగోలు దారులకు కలిగే నష్టాలను వివరించి చైతన్యం చేయలన్నారు. వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ముందస్తుగా పారిశుద్య కార్యక్రమాలను చేపట్టలన్నారు. పట్టణాలలోని ఒపెన్ డ్రైన్‌లు, ప్రధాన డ్రైనేజీ, మ్యాన్ హోల్స్‌లలో పేరుకుపోయిన పూడికలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని తెలిపారు. భారీ వర్షాలు కురిసిన ముంపు బాదలు లేకుండ ఫ్లడ్ కంట్రోల్ మేనేజ్మెంట్‌కు ప్రాదాన్యం ఇవ్వలన్నారు. సిరిసిల్ల పట్టణంలోని ఈదుల చెరువు శిఖంలో అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని కలెక్టర్ పెర్కోన్నారు. జూన్ రెండవ తేది నాటికి సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, శాంతినగర్, పెద్దూరులలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంబించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే జూన్ 2 నాటికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం అభివృద్ధి పనులను కూడ పూర్తి చేసి ప్రారంబోత్సవానికి సర్వ సన్నద్ధం చేయాలని దీని ప్రవేశ ద్వారం సుందరంగా ఉండేలా ఏర్పాట్లు చేయలన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద మొదటి విడతలో జిల్లాలోని 172 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వచ్చే నెల రెండులోగా పూర్తి చేయలన్నారు. బైపాస్‌లకు రెండు వైపులా అవెన్యూ ప్లాంటేషన్‌తో పాటు మీడియం ప్లాంటేషన్ పనులను జూన్ మొదటి వారంలో పూర్తి చేసి వర్షాలు



కురిసిన వెంటనే మొక్కలు నాటేలా ప్లాన్ చేసుకోవాలని తెలిపారు. ప్లాంటేషన్‌కు అవసరమైన మొక్కలను హైదరాబాద్‌లోని హెఎండిఏ నుంచి తెప్పించుకోవలన్నారు. పెద్దూరులో మెడికల్ కళాశాల పక్కన చేపడుతున్న మోడల్ టౌన్ షిప్ లే అవుట్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలో ఇప్పటికే గుర్తించిన డా బిఆర్ అంబేద్కర్ కూడలి నుంచి కొండా లక్ష్మణ్ బాపూజీ కూడలి వరకు ఒకే స్ట్రెచ్‌లో సెస్, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా టెలిఫోన్, కేబుల్ వైర్లు భయటకు కనిపించకుండ ఉండేలా అండర్ గ్రౌండ్‌లో ఉండేలా చర్యలు చేపట్టలన్నారు. వేములవాడ పట్టణంలో వేములవాడ టెంపుల్ డెవల్మప్‌మెంట్ అథారిటి (విటిడిఏ) ద్వారా చేపట్టిన పనులను మిషన్ మోడ్లో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయలన్నారు. మూలవాగు లెఫ్ట్ బండ్ అభివృద్ధి, సుందరీకరణ పనులను వచ్చే నెల రెండులో పూర్తి చేయలన్నారు. టిఎస్ బిపాస్ కింద భవన నిర్మాణాలు, లే అవుట్ అనుమతుల కోసం వచ్చిన అర్జీలను కూలంకషంగా పరిశీలించి నిబందనల ప్రకారం ఉన్న వాటికి గడువులోగా అనుమతులు మంజూరు చేయాలని అదికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, సిరిసిల్ల, వేములవాడ ఆర్‌డిఓలు శ్రీనివాసరావు, పవన్ కుమార్, ప్రజారోగ్య విభాగం ఎస్‌ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, జిల్లా విద్యాదికారి రమేష్ కుమార్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, ఆలయ ఈఈ రాజేష్, సెస్ ఎండి రామకృష్ణ, సిరిసిల్ల తహసీల్దార్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మొదటి పేజి తురువాయి..

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. గురువారం పెద్దపల్లి మండలంలోని రాగినేడు గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్య కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో ప్రతి రోజూ ఇంటి నుంచి చెత్త సేకరించాలని, గ్రామాల్లో రోడ్లు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో రాగినేడును ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. గ్రామంలో చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమాలు, స్వచ్ఛ గ్రామీణ సర్వేక్షణ్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని, విస్తృతంగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలో ప్రజలకు రేషన్ అందుతున్న వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు రైస్ మిల్లుల వద్ద ధాన్యం దించకుండా ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని, వెంటనే అధికారులు క్షేత్ర స్థాయిలో చిన్న చిన్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఎంపిడిఓ రాజు, ఎంపిఓ సుదర్శన్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక జెఏసి కమిటీ నియామకం



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాసిగామ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమ వద్దంటూ పాసిగామ గ్రామ ప్రజలు ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక జెఏసి కమిటీని గురువారం నియమించారు. అధ్యక్షుడిగా కొత్తూరి రాజయ్య,గౌరవ అధ్యక్షులుగా బొప్పు తిరుపతి(స్థానిక సర్పంచ్), పొడేటి సతీష్(స్థానిక ఎంపిటిసి),ఉపాధ్యాక్షులుగా కంటెం తిరుపతి,కంటె తిరుపతి సన్‌ఆఫ్ మల్లయ్య,ప్రధాన కార్యదర్శిగా ఎంబడి శ్రీధర్, సహాయకార్యదర్శిగా కండపు మహేష్,ప్రచార కార్యదర్శిగా కంటెం మధు, కోశాధికారిగా ఎంబడి చిన్న రాజయ్య,కార్యవర్గ సభ్యులుగా నలభై మందిని నియమించారు.సిరిపురం రాజలింగు,ఉపారపు నాగరాజు,కంటెం రాజు, లింగయ్య,బరుపాటి జనార్ధన్,సందిగిరి రమేష్,నలిమేల తిరుపతి, ఎంబడి సాంబయ్య,కంటెం సత్తయ్య,గోపాతి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన బీడీ కార్మికులు జీవన భృతి ఇవ్వాలి

**కోరుట్ల, ప్రభాతవార్త:** పీఎఫ్ కలిగిన బీడీ కార్మికులు 2014కటాఫ్ డేటాను ఎత్తివేసి రూ. 2016 పెన్షన్ ఇస్తానని సీయం కేసీఆర్ ప్రకటించిన మాదిరిగా వెంటనే ఇవ్వాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సుతారి రాములు డిమాండ్ చేశారు. పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు బీడీ కార్మికులచే ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు ఏళ్ల నుండి ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పదివేల మంది బీడీ కార్మికులు పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారని, నిజామాబాద్ జిల్లాలో జీవన భృతి కోసం కటాఫ్ డేటాను ఎత్తివేసి జిల్లా కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీ చేసినట్లుగా కరీంనగర్, సిరిసిల్లా, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా బీడీ కార్మికులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత, ఉపాధ్యక్షులు చెన్న విశ్వనాథం,




కార్యదర్శి ఎన్నం రాధ, సీపీఐ పార్టీ నేతలు రామిల్ల రాంబాబు, మహేష్, గణేష్, రామయ్య, వంశీకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ సెంటర్ సందర్శన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఐకేపీ సెంటర్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం సందర్శించారు. సెంటర్‌లోని రైతులతో మాట్లాడి రైతులకు తలెత్తుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి కష్టపడి పండించిన పంటను ఎన్నో సవాళ్లను ఎదుర్కొని అమ్మడానికి వస్తే కళ్లల్లో కూడా అరిగోస పడుతున్న రైతుల ఇబ్బందులను చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. కొనుగోళ్లలో తీవ్ర జాప్యంతో పాటూ ఒక క్వింటాల్‌కు ఐదుకిలోల వరకు కటింగ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులను మోసం చేసి దోచుకున్న వారు బాగుపడింది చరిత్రలో లేరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి త్వరితగతిన కొనుగోళ్లు, ధాన్యం తరలింపు, కటింగ్ చేయకుండా, అధిక తూకం వేయకుండా రైతుల పంటలను కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పుల్లారెడ్డి, హన్మక్క, వెంకటేష్, శంకర్, భూమయ్య, రైతులు పాల్గొన్నారు.



# బ్రాయిలర్ కోళ్ల పెంపకంపై శిక్షణ

**కోరుట్ల, ప్రభాతవార్త:** భారత వ్యవసాయ పరిశోధన మండలి, పివి.నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పశువైద్య కళాశాల సంయుక్త నిర్వాహణలో బ్రాయిలర్ కోళ్ల పెంపకంపై శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ టి.మాధవరావు మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశ జనాభా రూ. 142కోట్లలో ఇప్పటి వరకు 70శాతం మంది వ్యవసాయం, వ్యవసాయయ సంబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. వ్యవసాయ సంబంధ రంగమైన బ్రాయిలర్ కోళ్ల పెంపకం చేపట్టినట్లయితే మంచి పోషక విలువలు ఉన్న ఆహారం అందించడంతో పాటూ తక్కువ కాలంలో మూడు నుండి మూడున్నర కేజీల దాణా లేని దాదాపు రెండున్నర కేజీల శరీర బరువును పెంచవచ్చునని తెలిపారు. బ్రాయిలర్ కోళ్ల పెంపకం లక్షలాది మందికి ఉపాధి రంగంగా ఉన్నందున పెంపకం చేపట్టినపుడు శాస్త్ర సాంకేతిక మెలుకవలతో చేపట్టినచో మంచి లాభాలు వస్తాయని డాక్టర్ దైవక్రిష్ణ కోళ్ల శాస్త్ర విభాగ అధిపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు రాంబాబు, శ్రీదేవి, లక్ష్మీ, వినయశ్రీ, మండలంలోని పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## రెండు ఇసుక ట్రాక్టర్‌లు

# పట్టివేత

**కోనరావుపేట,ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. గురువారం కోనరావుపేట మండలం కనగర్తి, కొలనూర్ గ్రామాల్లో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకోని కేసు నమోదు చేశామన్నారు. కనగర్తి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ లింగంపల్లి నరేష్, ఎస్కార్ట్‌గా వస్తున్న పల్లిమక్త గ్రామానికి చెంది అలిపిరి ఆదిరెడ్డిల పై కేసు నమోదు చేయగా, కొలనూర్‌కు ఇసుకను తీసుకవస్తున్న సిరిసిల్ల అర్బన్ మండలం చంద్రంపేటకు చెందిన ట్రాక్టర్ యజమాని బీనవేని మల్లేశం, తంగళ్లపల్లి మండలానికి చెందిన డ్రైవర్ సూర నవీన్‌ల పై కేసు నమోదు చేసి, ట్రాక్టర్‌లను,మోటర్ సైకిల్‌ను స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని, అక్రమంగా ఇసుకను తరలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ రమాకాంత్ కోరారు.

# గంజాయి విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు..

-గంజాయి విక్రయదారుల అరెస్ట్

-సెల్‌ఫోన్‌లు, గంజాయి స్వాధీనం

-ఐదుగురి నిందితుల రిమాండ్

-చందుర్తి సీఐ కిరణ్‌కుమార్





కోనరావుపేట,ప్రభాతవార్త

గంజాయిని విక్రయించిన, సేవించిన పీడీ యాక్ట్ నమోదు చేస్తామని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ అన్నారు.గురువారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఐదుగరి గంజాయి విక్రయదారులను విలేకర్ల సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఐ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ యువతకు గంజాయి విక్రయిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు వేములవాడ అర్బన్ మండలం నాంపెల్లి గ్రామానికి చెందిన జడల నాగరాజు, కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన వడ్లూరి వెంకటేష్,నాగారం గ్రామానికి చెందిన గడప సాగర్, వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన గుడిసే చరణ్, వట్టిమల్ల గ్రామానికి చెందిన మైనర్ బాలున్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపెల్లి గ్రామానికి చెందిన వడిచెర్ల జాన్‌ప్రతాప్‌రెడ్డి పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. వీరితో పాటు 125 గ్రాముల గంజాయి ప్యాకేట్లు, ఆరు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. గత కొంత కాలంగా మండలంలో యువతకు గంజాయి విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయగా, నాగారంలో బుధవారం సాయంత్రం గంజాయి విక్రయం జరుగుతుందనీ సమాచారంతో దాడులు చేయగా, గంజాయితో పాటు నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా వీరితో పాటుగా మరికొంద మంది గంజాయి సేవించే, విక్రయదారుల వివరాలు తమ వద్ద ఉన్నాయని, త్వరలోనే వారి పేర్లు కూడా బయట పెట్టడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ నుంచి ఇక్కడి తీసుకవచ్చి గంజాయిని విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తెలిందన్నారు. యువత గంజాయి పట్ల అకర్షితులై తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు.తల్లిదండ్రులు సైతం తమ పిల్లల కదలికల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గ్రామాల్లో గంజాయి సేవించిన, విక్రయించిన వారి వివరాలను పోలీసులకు సమాచారం అందిస్తే, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అదేవిధంగా గ్రామాల్లో అనుమానంగా సంచరించే వ్యక్తుల కనిపిస్తే, దగ్గరలో ఉన్న పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మండలంలో జరుగుతున్న వరుస దొంగతనాలకు త్వరలోనే చెక్ పెట్టి, దొంగలను పట్టుకుంటామన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ముందుకు రావాలన్నారు. గంజాయి విక్ర దారులను పట్టుకున్నందుకు ఎస్ఐ రమాకాంత్, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, కానిస్టేబుళ్లు జగన్, ప్రమోద్ లను అభినందించడంతో పాటు వారికి రివార్డు వచ్చేలా చూస్తుమన్నారు. ప్రజల సహకారం తోనే శాంతి భద్రతల సహకారం సాధ్యమవుతుందన్నారు. ప్రజలు పూర్తిగా పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ రమాకాంత్, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, కానిస్టేబుళ్లు ఉన్నారు.

# శాత్రాజుపల్లిని గత పాలకులు కన్నెత్తి చూసిన పాపానపోలేదు

- జడ్పి చైర్మన్ కృషితో గ్రామానికి రోడ్డు నిర్మాణానికై నిధుల మంజూరు
- గ్రామస్తుల నుంచి హర్షం - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది

ముత్తారం, ప్రభాతవార్త.



గత పాలకులు ముత్తారం మండలంలోని పారుపల్లి పంచాయతీ పరిధిలో గల శాత్రాజుపల్లి గ్రామాన్ని ఏనాడూ కూడా కన్నెత్తి చూసిన పాపాపోలేదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఓడేడు గ్రామంలో గల తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధికి అమడదూరంలో ఉన్న శాత్రాజుపల్లి గ్రామానికి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ కృషితో మహర్దశ పట్టిందని అన్నారు. గతంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ శాత్రాజుపల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ప్రధానంగా శాత్రాజుపల్లి నుంచి భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామానికి తారు రోడ్డు ఏర్పాటు చేయాలని ప్రజలు విన్నవించగా, వెంటనే స్పందించిన జడ్పి చైర్మన్ గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసి నిధుల మంజూరు చేయాలని కోరారని ఆయన తెలిపారు. దీంతో మంత్రి గిరిజన కార్పొరేషన్ నుంచి రోడ్డు నిర్మాణానికి 3.20కోట్ల నిధులు మంజూరు చేశారని, ఇది జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ కృషి వల్లనే సాధ్యమైందని అన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే 70 సంవత్సరాల శాత్రాజులపల్లి ప్రజలు కష్టాలు తీరనున్నాయని ఆయన తెలిపారు. మంథని నియోజక వర్గాన్ని గత 40 సంవత్సరాలుగా పాలిస్తున్న తండ్రి, కొడుకులు ఎన్నడూ శాత్రాజుపల్లిని పట్టించుకోలేదని అన్నారు. శాత్రాజుపల్లిలోని 181 సర్వే నెంబర్‌లో 800 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటే 1600 ఎకరాలకు పట్టాలు ఇచ్చి హద్దులు చూపకుండా గిరిజనులను ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. అభివృద్ధికి నోచుకోని మారుమూల గ్రామం శాత్రాజుపల్లిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయించిన జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపడంతోపాటు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో పారుపల్లి మాజీ సర్పంచ్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒడ్నాల రాజు, పారుపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నీరటి రవి, మండల ఎస్సీ జనరల్ సెక్రటరీ నీలం అంబిబాబు తదితరులున్నారు.

# సన్నాహక సమావేశాన్ని

## విజయవంతం చేయాలి

నడిగూడెం మే 18 ప్రభాతవార్త

ఈనెల 19న కోదాడలో జరిగే శాసనసభ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మండలంలోని బృందావనపురం, కర్విరాల, నడిగూడెం, సిరిపురం తదితర గ్రామాలలో కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బూతు ్కరి వెంకటరెడ్డి, ప్రధాన కార్య దర్శి ఏపూరి సుధీర్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా సమావేశానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో జరగబోయే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు నాగరాజు, రేపాల పురుషోత్తం, భిక్షపతి, సతీష్, వీరయ్య, సోమయ్య, ఉపేందర్, పుల్లయ ్య, నీ లిమాగాంధీ, నర్సి రెడ్డి, గురునాధం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి

నడిగూడెం మే 18 ప్రభాతవార్త



ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేప డతామని మండల ఎం ఎస్‌పి అధ్యక్షులు మిట్ట దనుకుల మోష అన్నారు. గురువారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఎస్సీ ల ఏబిసిడిల వరీ ్గకరణలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమరి ్శంచారు. రానున్న ఎన్నికలలో పాలకులకు తగిన గుణపాఠం చెపుతామన్నారు. ఈ కార్య క్రమంలో నవీన్‌కుమార్, భార్గవ్, నమ్రుత్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రాయితీపై జీలుగ, జనుము విత్తనాలు


కేతేపల్లి, మే 18, ప్రభాతవార్త:



వానాకాలం 2023 24 సంబంధించి రాయితీపై సరఫరా చేయుటకు కేతేపల్లి ప్రాథమిక సహకార సంఘం నందు జీలుగు, జనుము విత్తనాలు అందుబాటులో వున్నవి. కావున కావున రైతులు ఈ అవకాశం ఉపయోగించుకోగలరు. అవసరం ఉన్న రైతులు తమ యొక్క పట్టాదార్ పుస్తకం, ఆధార్‌కార్డు తీసుకొని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించగరు. ప్రభుత్వ రాయితీ మినహాయించిన తర్వాత జీలుగ 30కెజి బస్తా ధర రూ. 842.70లు (రైతు చెల్లించవలసినది) జనుము 40కెజి బస్తా ధర. 1224.80లు పచ్చిరొట్ట పంటలను పూత దశలో నెలలో కలియ దున్నటం వలన భూమిక నత్రజని స్థిరీకరణ జరిగి నేల భూసారం పెరుగుతుంది.

## వేగవంతంగా స్పిల్ వే పనులు జూన్ చివరికల్లా పూర్తి ఎస్ఈ ధర్మానాయక్

నాగార్జునసాగర్, మే 18, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ డ్యాం స్పిల్ వే పనులు వేగవంతంగా జరుగుచున్నాయని నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ ధర్మానాయక్ తెలిపారు. నాగార్జునసాగర్ డ్యాం అత్యంత కీలకమైన స్పిల్ వే మరమ్మత్తు పనులు రూ.19.99కోట్లతో చేపడుతున్న పనులు జరుగుతున్నాయి. స్పిల్ వే పనులు వర్షాకాలం రాకముందే పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. బకెట్ పోర్షన్ గుంతలకు కాంక్రీట్ పనులు పూర్తయ్యాయి. స్పిల్‌వే భాగంలో ఏర్పడిన గుంతలను పూడ్చే పనులు జరుగుతున్నాయి. అన్ని నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

## నాగార్జున కొండను సందర్శించిన మయన్మార్ బృందం

నాగార్జునసాగర్, మే 18, ప్రభాతవార్త:



ప్రముఖ పర్యాటక ప్రాంతమైన నాగార్జున కొండను మయన్మార్ మత వ్యవహారాలు, సాంస్కృతిక మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ బృందంలో ఆ శాఖ డిప్యూటీ డైరక్టర్ జనరల్ న్యోమైంట్‌టున్, అసిస్టెంట్ డైరక్టర్లు టున్‌టున్‌ఎయ్, ఫియోప్యాకెకో, మే మైటోనోకో ఉన్నారు. ముందుగా విజయపురిసౌత్‌లోని హరిత రిసార్ట్‌కు చేరుకున్న ఈ బృందానికి టూరిజం మేనేజర్ శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. హరిత రిసార్ట్స్‌లో ఆతిథ్యం స్వీకరించిన అనంతరం నాగసిరి లాంచీలో కొండకు చేరుకున్నారు. అక్కడ మ్యూజియంలోని బుద్ధుని చరిత్ర, పాలరాతి విగ్రహాలను, శిల్పాలను, ప్రధాన స్థూపాలతో పాటు పురాతన ఆనవాళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. నాగార్జున కొండ ప్రత్యేకత,చారిత్రక అంశాలను పురావస్తు పరిశోధకులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మయన్మార్ బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఏడి లాజ్వంత్ నాయుడు, బుద్ధవనం డిజైన్ ఇంచార్జ్ శ్యాంసుందర్‌రావు, దత్తు, వినయతుల్లా, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# రైతు రుణమాఫీ కాలే, పంట నష్టపరిహారం రాలే

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళబాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించి, కెసిఆర్, కెటిఆర్ చిత్ర పటాన్ని దహనం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతులకు ఏక కాల లక్ష రూపాయల రుణమాఫీ కాలేదని, ప్రకటించిన ఎకరాకు పది వేల పంట నష్టరిహారం ఇప్పటి వరకు రైతులకు జమా కాలేదని, దాన్ని కూడా రాజకీయానికి వాడుకోవాలని రైతుల అకౌంట్‌లో జమా చేయకుండా చెక్కులు ఇస్తే నాయకులు రైతులకు అందించి రాజకీయ లబ్ధి పొందాలనే ఆలోచన చేస్తున్నారని ఆరోపించరచారు. రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఏకకాల లక్ష రూపాయల రుణ మాఫీతోపాటు ఎకరాకు



పది వేల రూపాయల నష్టపరిహారం ఎలాంటి షరతులు లేకుండా నేరుగా రైతు అకౌంట్లో జమా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలు పట్టవు కానీ పంజాబ్ రైతులకు మాత్రం ప్రభుత్వ సొమ్మును పంచి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బుర్ర రాములు, ఎంపిటిసి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తిరుపతి, పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు తదితరులున్నారు.

## జనసేన సమితి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలోని శాలవాడలో నివసిస్తున్న ఎండి. వసీమా భర్త మృతి చెందాడు. ఆమెకు ఒక కూతురు కలదు. ఆమె బాలికల ఉన్నత పాఠశాలలో అటెండర్ గా పనిచేసేది. రెగ్యులర్ అటెండర్లు రావడం వల్ల ఆమెను జాబ్ తొలగించారు. ఆమెకు ఇప్పుడు కుటుంబ పోషణ భారంగా మారడంతో మా జనసేన సమితిని ఆశ్రయించి పరిస్థితిని వివరించారు. దానికి మా వంతు కృషితో బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయాలు, ఇంటికి సంబంధించిన కొన్ని వస్తువులు అందజేశారు. అనంతరం ఎండి వసీమా, ఎండి. నీలు మాట్లాడుతూ..... మాకు ఈ సహాయం చేసినందుకు జనసేన సమితికి ధన్యవాదములు తెలుపుతూ ఇప్పుడు ఆరోగ్యం బాలేక జాబ్ చేయలేని పరిస్థితులలో మేము ఉన్నామని ఎవరైనా ఇస్తేనే తినే పరిస్థితిలో మేమున్నామని అన్నారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మాకు సహాయం చేయాలని వారు కోరారు. అనంతరం జన సేవా సమితి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్రాన్ మాట్లాడుతూ..... ఇంకా ఎవరైనా జమ్మికుంటలోని ధనవంతులు రాజకీయ నాయకులు ఎవరైనా వీరికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేవ సమితి వెల్ఫేర్ అధ్యక్షులు ఎండి. ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పల్నాటి అభిలాష్, సబ్బని విశ్వ, శేఖర్, ఎండి. వసీమా, ఎండి. నీలు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



జూలపల్లి మండల కేంద్రంలో ఇరువురాల ఇస్తారి అబ్బాపూర్ గ్రామానికి చెందిన శ్రీరాముల లక్ష్యం పతిలు అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబాలు ఆర్థిక సహాయం అందించాలని తమ అనుచరులు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి పిడుగురాళ్ల ఇస్తారి అంతేక్రియలకు శ్రీరాముల లక్ష్మీపతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతలకాంతయ్య, హనుమయ్య, తేజ రాజు, సాయిలు, శంకరయ్య, భూమయ్య, ఎల్లమ్మ, అమరగాని శ్రీనివాస్, గన్న మహేందర్‌రెడ్డి, శ్రీరాములు, మల్లేశం, శంకరయ్య, అంజయ్యలు పాల్గొన్నారు.

## అందుబాటులో జీలుగు విత్తనాలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎలిగేడు, ధూళికట్ట సహకార సంఘం సెంటర్లలో సబ్సిడీ జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. ఒక్కో 30 కిలోలు ఉంటుందని సబ్సిడీ ధర 843 రూపాయలు చెల్లించాలని కావాల్సిన రైతులు తమ వ్యవసాయ పట్టాదార్ పాస్ బుక్‌కు జిరాక్స్, ఆధార్ కార్డులతో సహకార కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అనుబంధ సంఘాల కమిటీల ఎన్నిక

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అనుబంధ కమీటీల ఎన్నిక గురువారం ఎంపిపి దొడ్డే మమత, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, ఆర్‌బిఎస్ పార్టీ జిల్లా సభ్యులు కనపర్తి లింగారావు, గ్రామ సర్పంచ్ కనపర్తి వంశీధర్ రావు, పిఏసిఎస్ డైరెక్టర్ గుజ్జ రాజశేఖర్ రావు, పొనగంటి రాజేశ్వర్ రావు ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా గుజ్జ ఉపేందర్ రావు, రైతు కమిటి అధ్యక్షులుగా సయ్యాం శివ కుమార్, బిసి సెల్ అధ్యక్షులుగా నీల నాగరాజు, ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా మొలుగూరి కుమారస్వామి, యూత్ అధ్యక్షులుగా గుజ్జ దిలీప్ రావు, మహిళా అధ్యక్షురాలుగా పూదరి స్రవంతి, విద్యార్థి కమిటి అధ్యక్షులుగా లింగంపల్లి హరీష్ రావు, సోషల్ మీడియా అధ్యక్షులుగా నాయినేని కొండాల్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికయిన అధ్యక్షులు కమిటి సభ్యులు మాట్లాడుతూ.... పార్టీ అభివృద్ధి కోసం కొరకు నిరంతరం పాటు పడుతామని తెలిపారు.

## పూర్తిస్థాయి ఆస్పత్రిగా మార్చాలని జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందజేత

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పూర్తిస్థాయి ఆసుపత్రిగా మార్చాలని గురు వారం పెద్దపల్లి జిల్లా వైద్యాధి కారి ప్రమోద్ కుమార్‌కు బోయ వాల్మీకి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్ వినతి పత్రం అందజేశారు. 12 గ్రామాల ప్రజలు వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి పోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఎలిగేడు ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ 24 గంటల వైద్య సదుపాయాలు కల్పించాలని వినతి పత్రంలో కోరారు.

## రేషన్ బియ్యం పట్టుకున్న గ్రామస్థులు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



మండలంలోని గంగారం గ్రామ పరిధిలోని ఉషన్నపల్లె గ్రామం నుంచి నిమ్మనపల్లికి చెందిన వ్యక్తి గురువారం ఆటోలో రేషన్‌బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ గ్రామంలో ఇంటింటికి తిరిగి రేషన్ బియ్యం కొని ఆటోలో సుమారు 5 క్వింటాళ్ల బియ్యం తరలిస్తుండగా సంబంధిత అధికారులు సమాచారం ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు.

## బిసిలను మోసం చేసింది బిజెపి, కాంగ్రెస్ పార్టీలే

### -- టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



బిసిలకు రిజర్వేషన్లు ఉండోద్దని చెప్పి బిసీలను మోసం చేసిన పార్టీలే కాంగ్రెస్, బిజెపి పార్టీలని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌అన్నారు. భారతీయ జనతా పార్టీ బిసి డిక్లరేషన్ ను ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హైదరాబాద్‌లో బిజెపి బిసి డిక్లరేషన్ పేరు మీద మరోకసారి బిసిలను దగా చేసిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బిసిలను మోసం చేస్తున్నది బిజెపి పార్టీ అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బిసిలకు ఎక్కడ రిజర్వేషన్ లేదని, ఏ ప్రభుత్వాలు గుర్తించలేదని బిసి అని చెప్పుకునే నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యి తొమ్మిది సంవత్సరాలు గడిచినా కూడా ఇంత వరకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యని అసమర్థ పార్టీ ఈ బిజెపి పార్టీ అని అన్నారు. విపి సింగ్ ప్రధానమంత్రి అయిన తర్వాత మండల కమిషన్ నివేదిక అమలు చేయాలంటే ఓర్వలేక అయోధ్య ఉద్యమాలు లేపిందే ఈ బట్టేబాజ్ బిజెపి పార్టీలే అని అన్నారు. బిసిలకు రిజర్వేషన్లు ఉండోద్దని విపి సింగ్ ప్రభుత్వాన్ని పడగొట్టి మన బిసిల గొంతు కొసినటువంటి పార్టీలు బిజెపి, కాంగ్రెస్ పార్టీలని మండిపడ్డారు.

## గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ ఆకస్మిక పర్యటన

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలం ధూళికట్ట, లాలపల్లి, ఎలిగేడు, సుల్తాన్‌పూర్, జూలపల్లి మండలంలోని గ్రామపంచాయతీల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు తీరుపై గురువారం గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో ఇండ్ల వివరాలు గ్రామపంచాయతీ ప్రొఫైల్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటిలో శక్తి ట్యాంక్ ఉండేలా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్లను ప్రతి ఇంటికి కట్టుకునేలా ప్రోత్సహించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. గ్రామాల్లో స్మశానవాటికలు కాంపౌండ్ కాంపోజిట్ షెడ్లను పరిశీలించారు. వీరి వెంటక ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపిఓ అనిల్‌రెడ్డి, సర్పంచులు గొల్లె కావేరి, కె. వెంకటేశ్వరరావు, సింగిరెడ్డి ఎల్లవ్వా, బూర్ల సింధుజ, ఏపీవో సదానందములతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# కొనుగోలు కేంద్రాలు సందర్శించిన బిజెపి నాయకులు

*జగిత్యాల,ప్రభాతవార్త :*

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్, ధర్మారం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని పరిశీలించిన జగిత్యాల బిజెపి నాయ కులు పన్నాల తిరుపతిరెడ్డి. కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న రైతులను పరిస్థితిపై వాకాపు చేయగా అక్కడున్న రైతులు కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుద్ధిచేసిన ఒక సంచిలో 41 కిలోలతో తూకం వేసి మిల్లులకు పంపిస్తూ ఉండగా స్థానిక కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం పట్టి నిబంధనలు ప్రకారం పంపిస్తున్న రైస్ మిల్ యాజమాన్యం ధాన్యం తూర్పార పట్టి పంపిస్తే 41 కిలోలకి దించుకంటూ అని కొన్ని చోట్ల ధాన్యాన్ని దించుకోగా గత కొద్దిరోజుల నుండి 43 కిలోల తూకం వేస్తేనే ధాన్యాన్ని దించుకుంటాం అని స్పష్టం చేయడంతో రైతులు చాలా నిరాశగా ఉన్నారు. రైస్ మిల్లర్ల దోపిడి అరికట్టడానికి బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి రైతులతో అప్పటికప్పుడే



సంబంధిత, ఆఫీసర్లకు ఫోన్‌చేసి సమస్యని చెప్పగా సానుకూలంగా స్పందించి శుద్ధిచేసిన ధాన్యాన్ని 41 కెజీ తూకం వేసి పంపించాలని ఐకెపి వాళ్లకి చెప్పడం జరిగింది. మళ్లీ ఇలా పునరావృతం అవుతే రేపు పెద్దఎత్తున రైతులు అందరం రోడెక్కి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని నిర్ణయించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ క్వింటాళ్లకు తరుగు పేరుతో 5 నుంచి 7 కిలోల అదనంగా తరుగు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులం దరూ ఐక్యంగా ఉంటూ ప్రతి గింజ మిల్లులకు చేరేవరకు ఏకతాటిపై ఉండి, రైస్ మిల్లర్ల దోపిడి నుండి రైతులను కాపాడు తామన్నారు. కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇస్తే సాక్షాలు కావాలని, సజావుగా కొనుగోలు జరుగుతూనే అని చెప్పే వారికి రైతుల సమస్య కనబడడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, రూరల్ వైస్ ప్రెసిడెంట్ కొలగాని నరేష్, కిసాన్ మోర్చా రూరల్ ఉపాధ్యాక్షుడు శెట్టి రవి, ఓబిసి మోర్చా జనరల్ సెక్రెటరీ అరిగేలా శ్రీకాంత్, గ్రామ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కార్యవర్గ మీటింగ్‌లో కోరుట్ల నేతలు

*కోరుట్ల, ప్రభాతవార్త*



హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన కాంగ్రెస్‌పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ మీటింగ్‌లో జిల్లా జిల్లా బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరుగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న బీసీ వ్యతిరేక విధానాలకు ఖండిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో టీపీసీసీ ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నూతి శ్రీకాంత్, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్‌చౌదరి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌పాల్గొన్నారు.

## అడ్మిషన్స్ పెంచడానికి ఉపన్యాసకులు ప్రచారం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభ్వు జూనియర్ కళాశాలలు బలోపేతం చేయడంలో భాగంగా ప్రవేశాలు పెంచడానికి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల అధ్యాపకులు గతం వారం రోజులుగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో విద్య నభ్యసిస్తే పాఠ్య పుస్తకాలు, బేసిక్ లర్నింగ్ మెటీరియల్స్ అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్, సంతోష్, శ్రీనివాస్, వంశీకృష్ణ, ప్రశాంత్, సాయికృష్ణ, శిరీష్, సుబ్రహ్మణ్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.50వేల ఆర్థికసాయం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త*



మండలం లోని ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి రూ. 50వేలను గ్రామానికి చెందిన నూతన వధూ వరులు కోగూరి రాణి-అనీల్ కుమార్‌లు ఆర్థిక సాయం చేశారు. గ్రామానికి చెందిన మార్గం అంజన్న-రాధ కుమార్తెకు ఇటీవల వివాహ అయిన నూతన వధూవరులు రాణి-అనీల్‌కుమార్ ఆర్థికసాయం చేయగా ఆలయ కమిటీ సభ్యులు రంజిత్‌రెడ్డి, సాగర్, లింగారెడ్డి, శ్రీనులు అభినందించారు.

## జిల్లా వ్యాప్తంగా అసాంఘిక చర్యలకు కఠినంగా అడ్డుకట్ట

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



గురువారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన నెల వారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల అధికారులు సర్కిల్ అధికారులు సబ్ డివిజన్ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి ఒక్క గ్రామాన్ని ప్రతి వారం స్థానిక ఎస్‌హెచ్ లేదా సబ్ డివిజన్ అధికారి సందర్శిస్తూ ఉండాలని, జిల్లాలోని జాతీయ రహదారి అంతా సీసీటీవీ నిఘాలో వచ్చే విధంగా ప్రధానమైన కూడళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటా వాటిని పూర్తి స్థాయిలో నిరోధించేలా కృషి చేయాలని తెలిపారు. వచ్చే నెల 10 తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో దొంగలను పట్టుకున్న పట్టణ పోలీసులకు నగదు రివార్డును అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీలు వి ఉమేందర్, సీహెచ్ నాగేందర్ పి. శ్రీనివాస్ సీఐలు, ఎస్సైపాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రాజెక్టుల మరమ్మత్తులపై అలసత్వం వహించవద్దు

### - జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లాలో గల కడెం ప్రాజెక్టు, స్వర్ణ ప్రాజెక్టులకు సంబం ధించి మరమ్మత్తు పనులపై సంబ ంధిత అధికారులు వెంటనే పూర్తి చేయాలని, అలసత్వం వహించ వద్దని జిల్లా కలెక్టర్ వరు ణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులతో మాట్లాడుతూ పలు ప్రాజెక్టుల నీటి నిల్వల సామర్థ్యం, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, డెడ్‌స్టోరేజీ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు మరమ్మత్తు పనులలో అలసత్వం వహించవద్దని, రానున్నది వర్షాకాలం కావున ప్రారంభం ముందే ప్రతీ ప్రాజెక్టు మరమ్మత్తు పనులు పూర్తికావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత ఆయాశాఖల అధికారులు ఉన్నారు.

## చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ప్రభాతవార్త :*



చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ హెచ్చరించారు. గురువారం గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జ్యోతి కిరణ్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలైన గుడుంబా, దేశీదారు వాడిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఈ నిషేధిత మత్తు పదార్థాల నిర్మూలన కోసం పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వీటిని నిర్మూలనకు జిల్లాలో రెండు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి సమాచారం ఉన్న పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలుపవచ్చు అన్నారు. జిల్లాలో రైల్వే స్టేషన్, బస్టాండ్లు, గ్రామాల్లో రెక్కి నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మత్తు పదార్థాలను ప్రోత్సహించే వారిని ఉపేక్షించేది లేదని, వారు ఏ స్థాయి వారైనా చట్టరిత్యా చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యర్రకమంలో ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్, టాక్స్‌ఫోర్స్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్, సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్ కరిముల్లఖాన్, డిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్ పవన్‌కుమార్, ఆసిఫాబాద్ ఎక్సైజ్ ఇన్స్‌స్పెక్టర్ మోసిన్ అలీ, కాగజ్‌నగర్ ఎక్సైజ్ ఇన్స్‌స్పెక్టర్ విలాస్ కుమార్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ సర్కిల్‌లోని ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## అనంతపేట్ గ్రామ చెరువుని పరిశీలించిన జిల్లా కలెక్టర్

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ మండలంలోని అనంతపేట్ గ్రామంలో గల చెరువుని గురువారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మిషన్‌లైఫ్ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ రూరల్ మండలం అనంతపేట్ గ్రామ చెరువు వద్ద పరిశుభ్రత చేపట్టారు. అనంతరం ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వీటితోపాటు గ్రామంలోని పల్లె ప్రకృతివనం, నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేరెళ్ల అశోక్, విజయ, గ్రామ పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు

*డిండి, మే 18, (ప్రభాతవార్త*

వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడీ పైన జీలుగ విత్తనాలు(30 కేజీల బస్త రూ.842.70) కట్టంగూర్ మండలంలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణీ హేమలత వెల్లడించారు. ఈమేరకు ఆమె వివరాలను వెల్లడిస్తూ గురువారం నుంచి డిండి పిఎసిఎస్ కార్యాయలంలో అందుబాటులో ఉంటాయని, కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విత్తనాలు కావలసిన రైతులు తమ వ్యవసాయ భూమి పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో సంప్రదించాలని ఏఓ రైతులకు సూచించారు.

## మోడల్ స్కూల్లో ప్రారంభమైన ఇంటర్ అడ్మిషన్లు

*శాలిగౌరారం 18 (ప్రభాతవార్త*

వల్లాల మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వల్లాల మోడల్ స్కూల్లో ఎంపిసి, బైపిసి, ఎంఈసి, సిఈసి గ్రూపులు ఉన్నాయని ఒక్కో గ్రూపులో 40 సీట్లు ఉంటాయని తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ నెల 25 వరకు మోడల్ స్కూల్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు చేసిన తర్వాత అట్టి దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, ఎస్ఎస్‌సి మెమో, కులం సర్టిఫికెట్, పాస్ ఫోటోలు తీసుకుని కళాశాలలో అందజేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు పాఠశాల ప్రిన్సిపాల్ నెంబర్ 9397320844 కు సంప్రదించాలని కోరారు.

## ఎస్ఐ కొట్టినందుకు పోలీస్‌స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్యయత్నం

*తిరుమలగిరి 18 (ప్రభాతవార్త*



భూ వివాదంలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన వ్యక్తిని ఎస్ఐ శివకుమార్ తీవ్రంగా కొట్టడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. బాధితుడు బానోత్ నాగయ్య తెలిపిన వివరాల ప్రకారం తన తండ్రి రామచంద్రు పేరుతో ఉన్న భూమిని తన తమ్ముడు ఇతరులకు అమ్మాడు. తనకు తెలియకుండా భూమిని ఎలా అమ్మారని భూమికి సంబంధించిన డబ్బులు తన వాటాగా రాలేదని భూమికి అడ్డు వద్దాని కొనుగోలు చేసిన వ్యక్తి పోలీస్‌స్టేషన్‌లో తనపై ఫిర్యాదు చేశారని తెలిపారు. ఎస్ఐ శివకుమార్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి బూతులు తిట్టి తీవ్రంగా కొట్టడంతో మనస్తాపం చెంది స్టేషన్ నుండి బయటకు వెళ్లి పురుగుల మందు తెచ్చుకోని తాగబోయానని అక్కడ ఉన్నవాళ్లు అడ్డుకున్నారని తెలిపారు. తనకు ఏమి జరిగిన ఎస్ఐ బాధ్యత వహించాలని చెప్పారు. ఈ విషయంపై ఎస్ఐని ఫోన్‌లో వివరణ కోరగా స్పందించలేదు.

## బైకు అదుపుతప్పి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

*పెద్దవూర, మే 18 (ప్రభాతవార్త:*

బైకు అదుపుతప్పి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, పల్నాడు జిల్లా, అచ్చంపేట మండలం, పెద్దపాలెం గ్రామానికి చెందిన షేక్ లాల్‌సాహెబ్(50) అను అతను 45రోజుల క్రితం భార్య పిల్లలతో కలిసి పెద్దవూర వచ్చినాడు. పెద్దవూర గ్రామశివారులో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని అక్కడ పట్టాలు కిరాయికి ఇచ్చుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రోజున సాయంత్రం తన యొక్క యునికాన్ మోటార్ సైకిల్‌పై నిడమనూర్ మండలంలోని పార్వతీపురంకు వెళ్లినాడు. అక్కడ పని చూసుకుని ఒక ఇనుప మంచంను తన యొక్క బండిపై తీసుకుని పెద్దవూరకు వస్తుండగా రాత్రిపూట కొత్తగూడెం గ్రామశివారులోకి వచ్చేసరికి అతని బండి అదుపు తప్పి ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన గల కాలువలో పడిపోవడం వల్ల అతను చనిపోవడం జరిగింది. మృతుడికి ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి సంతానం కలరు. మృతుడి భార్య ద్రాక్షబి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు.

# కొలతలతో సంబంధం లేకుండా కూలి చెల్లించాలి

*శాలిగౌరారం 18 (ప్రభాతవార్త*



ఉపాధిహామీలో పనిచేస్తున్న కార్మికులకు చట్ట ప్రకారం కొలతలతో సంబంధం లేకుండా వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వారి ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వామపక్షాలు వ్యవసాయ కార్మిక సంఘాలు అనేక సంవత్సరాలు పోరాటాలు చేయడం మూలంగా యుపిఏ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని కమ్యూనిస్టుల ఒత్తిడితో తీసుకరావడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.272 కొలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని కోరారు. పని చూపించని ఎడల నిరుద్యోగ భృతి ఇవ్వాలని చట్టంలో ఉన్న దాన్ని అమలు చేయాలని ప్రమాద భీమా ఐదు లక్షల రూపాయలు చెల్లించి ప్రమాదంలో చనిపోతే రూ.25 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి బుచ్చిరాములు, గ్రామ అధ్యక్షులు మమత, కార్యదర్శి యాదగిరి, నాయకులు మంగమ్మ, సత్తయ్య, ఎల్లమ్మ, నాగరాజు, సాయికుమార్, సుదర్శన్, అవనిజ, భిక్షపతి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడలతో మానసిక వికాసం

### ఎంపిపి జెల్లా, జడ్పీటిసి బలరామ్

*కట్టంగూర్, మే 18 (ప్రభాతవార్త*



యువతకు క్రీడల ద్వారా ఆరోగ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. గత మూడు రోజులుగా మండలకేంద్రంలో జరుగుతున్న సిఎం కప్ మండలస్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఎంపిపి, జడ్పీటిసిలు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం సిఎం కప్ ద్వారా గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తుందన్నారు. నేటి యువత చరవాణిలకు అలవాటు పడి ఇంటి నుంచి బయటకు రాకుండా బహిరంగ క్రీడా మైదానాలకు దూరం అవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. మండలస్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా స్థాయిలో పోటీలకు పంపుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, ఎంపిఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, పిడి విజయ్‌కుమార్, ఏపిఓ కడియం రాంమోహన్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఉపాధ్యక్షులు బొల్లెద్దు యాదయ్య, గద్దపాటి దానయ్య, అంతటి శ్రీను, మేకల రమేష్, పులిగిల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్టు నమోదు చేస్తాం

*కొండమల్లేపల్లి, మే 18 (ప్రభాతవార్త*





నకిలీ విత్తనాలు, ఎరువులు, నాసిరకం పురుగు మందులు అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వీరబాబు హెచ్చరించారు. గురువారం నల్లగొండ జిల్లా ఎస్పి ఆదేశాలనుసారం వ్యవసాయ అధికారులతో కలిసి మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. నకిలీ విత్తనాలు సరఫరా, నాసిరకం ఎరువులు కొనుగోలు విక్రయంపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయ అధికారులు ధ్రువీకరించి విత్తనాలు కొనాలని, వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులు కూడా జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఫర్టిలైజర్ షాపు లైసెన్సు లేకుండా విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా తక్కువ రేటుకు వస్తున్నాయని గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాలు కొనవద్దని సూచించారు. ఎవరైనా కల్తీవిత్తనాలు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని పిడి యాక్టు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట ఏఈవో సురేష్, పోలీస్ సిబ్బంది సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధికలోడ్ టిప్పర్లతో గుంతలమయంగా రోడ్లు

*చండూరు,18మే,(ప్రభాతవార్త:*



చండూరు మండలంలోని దోనిపాముల గ్రామంలో టిప్పర్లు అధికలోడ్‌తో ప్రయాణించడంతో రోడ్లు డాంబర్, కంకరపోయి గుంతలమయంగా మారిపోయాయి. ప్రతి రోజు రాత్రి సమయంలో మట్టి టిప్పర్లు నడుస్తుండటంతో రోడ్డు కంకర తేలి గుంతలు ఏర్పడి ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అదేవిధంగా గ్రామస్తులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ దారివెంట వెళ్లడం కష్టంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పట్టించుకునే నాధుడే లేదని వాపోయారు. సంబంధిత అధికారులు వెంటనే తగిన చర్యలు చేపట్టి వాహనదారులను ప్రమాదాలనుండి కాపాడాలని, తమ ఇబ్బందులను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*శాలిగౌరారం 18 (ప్రభాతవార్త*



భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి మానవ త్వాన్ని చాటుకున్నారు. గురు వారం హైదరాబాదులోని తన నివాసంలో శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోడ వినోద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్నాడు. విషయం తెలుసుకోని కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబానికి రూ.50,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపతి అంజయ్య, విజయ్, దానయ్య, శంకర్, భాస్కర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సిపిఐ నాయకులు

**- తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారు**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లి, మండేపల్లి రాళ్లపేట, కట్కూర్ గ్రామాలలో ఉన్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఐ నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చి నెల రోజులు అవుతున్నా ఎక్కడి ధాన్యం అక్కడే కుప్పలుగా పడి ఉన్నాయని పేర్కొన్నారు. లారీల కొరతతో ధాన్యం కొనుగోలు జరగడం లేదని ఆరోపించారు. కొనుగోలు అయినా ధాన్యాన్ని రైస్‌మిల్లు యజమానులు దించుకోకపోవడంతో లారీలు రైస్‌మిల్లుల్లో ఉండిపోతున్నాయని అన్నారు. లారీ యజమానులు ఒక్కొక్క బస్తాకు రెండు రూపాయలు ఇవ్వాలని రైతులను వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రైతులను అడ్డగోలుగా దోచుకోవడానికి తేమ, పొల్లు, తరుగు పేరుతో క్వింటాల్‌కు 10 కిలోల తరుగు తీసుకుంటూ లక్షల లాభాలు గడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో కొనుగోలు జరిగితే రైతులకు నష్టం వాటిల్లదని, తొందరగా కొనుగోలు జరిగేట్లు జిల్లా అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ పనులు మళ్లీ మొదలయ్యే తరుణంలో రైతులు ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందుల కోసం అప్పులు చేయాల్సి వస్తుందని దీన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. ప్రభుత్వం, రైస్ మిల్లు యజమానులు కుమ్మక్కై, రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు త్వరితగతిన జిరగేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ మండల కార్యదర్శి మంచికట్ల రమేష్, సిపిఐ నాయకులు సోమ నాగరాజు, చంద్రం, మల్లయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి

**- ఎంపీపీ పడగల మానస**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టిసారించాలని ఎంపీపీ పడగల మానస అన్నారు. తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లి రైతు వేదికలో క్లస్టర్ పరిధిలో ఉన్న ఆరు గ్రామాల రైతులకు ప్రత్యామ్నాయ పంటల గూర్చి, ఆయిల్ ఫామ్ సాగుపై గురువారం రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా ఎంపీపీ పడగల మానస హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వాణిజ్య పంటలైన ఆయిల్ ఫామ్‌పై ప్రత్యేక దృష్టితో పాటు ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులకు సబ్సీడీ అందిస్తూ ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ క్లస్టర్ పరిధిలో గల రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టిసారించాలని సూచించారు. అనంతరం బద్దనపల్లి క్లస్టర్ పరిధిలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు కొక్కిరాల సత్యనారాయణరావు, పన్యాల విఠల రెడ్డిలను ఎంపీపీ పడగల మానస, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ఆయిల్ ఫామ్‌పై దృష్టిసారించాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజిరెడ్డి, ఎంపిటిసి చిలువేరు



ప్రసూన, సర్పంచ్ ఆనందరావు, ఏవో సందీప్, ఆగంరావు, ఏఈవోలు, వివిధ గ్రామాల నాయకులు రైతు సోదరులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు పొందాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



మహిళలు స్వయం ఉపాధి ఆవకాశాలు పొందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. గురువారం గీతనగర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు ఉచిత శిక్షణ కట్టుమిషన్, బ్యూటిషన్ తరగతులను అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల సాధికారతకు ప్రాధాన్యమిస్తు మహిళల రక్షణకై ఆరోగ్యానికి ఆర్థిక అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, డిస్టిక్ ఉమెన్ ఎంపైర్మెంట్ హబ్ కో ఆర్డినేటర్ రోజా ,సిడిపిఓ అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న సిరిసిల్లలో మ్యూజికల్ కాన్సెప్ట్

*సిరిసిల్ల టౌన్, మే 18, ప్రభాతవార్త :*

ఈ నెల సిరిసిల్ల మినీ స్టేడియంలో బిఫోర్ మ్యూజికల్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖ గాయని, గాయకులు హజరై అలరిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతి, యువకులతో పాటు కుటుంబ సబ్యులు వచ్చేలా ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమలో పాల్గొనేవారు బుక్ మై షో ద్వారా టికెట్‌లను పొందాలని, ఇందులో వివిఐపి, ప్యామిలీలకు విడివిడిగా కేటాయించినట్లు తెలిపారు. అలాగే టికెట్లు కావాల్సిన వారు సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా స్టాల్ ఏర్పాటు చేశామని, గోపాల్‌నగర్ చౌరస్తా వద్ద రాజు పాన్‌షాపు దగ్గర టికెట్లు లబిస్తాయని తెలిపారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు వినియోగించుకోవాలి

**- ఎంపీపీ పడగల మానస**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండ్డల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని గురువారం ఎంపీపీ పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాటా ్లడుతూ ఉచిత కుట్టు శిక్షణను మహిళలు వినియోగించుకోవాలని కోరారు. మహిళలకు 45 రోజులు కుట్టు శిక్షణను నేర్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారి సుష్మ, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ యూత్ అధ్యక్షుడిగా ఎడ్ల తిరుపతి

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ యూత్ అధ్యక్షుడిగా ఎడ్ల తిరుపతిని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ హూ ్యమన్ రైట్స్ యూత్ అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్‌గౌడ్ ఎడ్ల తిరుపతికి నియామకపత్రాన్ని గురువారం అందజేశారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు ఇరుగు రాధకృష్ణ సాయి ఆదేశానుసారం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అనుమతితో నియామకం చేసినట్లు భరత్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ యూత్ అధ్యక్షుడిగా నియామకమైన తిరుపతికి పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మునిగెల రాజు, ఆరెపల్లి బాలు, పయ్యావుల శ్రీనివాస్, నాగరాజు, శ్యామ్, సోమేందర్, భాను తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదపు అంచున పెద్ద కాల్వ కల్వర్టు

**-శిధిలావస్థకు చేరిన బేస్మేట్**

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



నిజాం కాలంనాడు నిర్మించిన మానేరు పెద్దకాల్వ కల్వర్టు ప్రమాద స్థితికి చేరుకుంది. గంభీరావుపేట మండలం నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టునుండి పెద్ద కాల్వ ద్వారా పేనమడుగు రిజర్వాయరు నుండి సింగ సముద్రంలోకి వెళ్ళే ప్రధానమైన పెద్ద కాల్వ ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పెద్ద కాల్వ ఇరువైపుల పంట పొలాలు ఉండడంతో పాటు ఇటు వైపునే ఉన్న తాళ్ళ ఎల్లమ్మ ఆలయం ఉన్నందున, నిత్యం ఎంతో రైతులతో పాటు ప్రజలు వెళుతుంటారు. ఇదే దారి వెంట కాలి నడకతో పాటు వహానాలు సైతం నిత్యం తిరుగుతుంటాయి. మల్లారెడ్డిపేట, గంభీరావుపేట ప్రజలకు రహదారి అయిన ఈ రోడ్డుపై మార్గం ప్రమాదపు అంచులకు చేరుకుంది. కాగా ఇదే దారిలో నిర్మిస్తున్న మల్లారెడ్డిపేట బ్రిడ్జి నిర్మానం పనులు జరుగుతున్నందున అక్కడక భారి వహనాలు వస్తున్నాయి. ఈ దారివెంట వచ్చే వాహన చోదకులు కాల్వ ఎప్పుడు కూలుతుందోనని భయబ్రాంతులకు గురువుతున్నారు. కల్వర్టు అడుగు భాగాన ఇరువైపులా కట్టడాలు తొలిగిపోవండంతో ఎప్పుడు ఈ బ్రిడ్జి కుంగిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రమాదాలు జరుగకముందే క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించి పున: నిర్మాణ పనులు చేపట్టలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# శిక్షణ కేంద్రాలను సధ్వినియోగం చేసుకోవాలి

**-ఎంపిపి వంగ కరుణ**

*గంభీరావుపేట, ప్రభాత వార్త :*



శిక్షణ కేంద్రాలను ప్రతి ఒక్కరూ సధ్వినియోగం చేసుకోవాలని ఎంపిపి వంగ కరుణ పిలుపు నిచ్చారు. గురు వారం గంభీరావుపేట మండలం నర్మాల, లింగన్నపేట గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషిన్, బ్యూటిషీయన్ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు ఉన్నందునా ప్రతి ఒక్కరూ శ్రద్ధగా శిక్షణ తీసుకొని ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. ఈ శిక్షణ 45రోజుల పాటు ఉంటుందని తెలిపారు. 7వ తరగతి పాసైనవారు. కుట్టు మిషన్ శిక్షణకు అర్హులని, పదవ తరగతి పాసైనవారు బ్యూటిషియన్ శిక్షణకు అర్హులన్నారు. శిక్షణ పూర్తి అనంతరం సర్టిఫికెట్‌లు అందజేయబడుతాయన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఎడబోయిన రాజు, ఎంపిటిసి బాలమణి, బిండె రేణుక, ఉపసర్పంచ్ పురం శోభరాణి, ఐసిడిఎస్ సుపర్‌వైజర్ పద్మజ లతోపాటు కిషోర్ బాలికలు, ఆయాగ్రామల అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిభిరం ప్రారంభం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



పట్టణంలోని 11వార్డులో కంటి వెలుగు శిభిరం గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం రెండవ విడుతలో అందరికి పరీక్షలు నిర్వహించి, అద్దలు, మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు.వారం రోజుల పాటు వైద్య శిభిరం ఉంటుందని వార్డు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ ఒగ్గు ఉమ రాజేశం, వైద్యురాలు రజిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల విక్రయాలపై పోలీసులకు సమాచారం ఇవ్వండి

- నకిలీ విత్తనాలు ఉత్పత్తి,అమ్మేవారిపై క్రిమినల్ కేసులు, పిడి యాక్టు నమోదు
- నకిలీ విత్తనాల నియంత్రణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో
- స్పెషల్ టాస్కోఫ్ఫర్స్ ఏర్పాటు - జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**వార్త కథనానికి స్పందన**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నకిలీ విత్తనాల నియంత్రణకు చర్యలేవి అనే కథనం ఈనెల 17న వార్త తెలుగు జాతీయ దినపత్రిక జిల్లా ఎడిషన్‌లో పబ్లిక్ కాగా జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సమావేశం ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ ట్రాన్ఫోర్ట్ టీంను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు,రైతులకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో ఉంచుకొని రైతన్న నకిలీ విత్తనాల బారిన పడకుండా ముందస్తు చర్యలకై జిల్లా పోలీసులు సిద్దంగా ఉన్నారని, నకిలీ విత్తనాల సరఫరా ఉత్పత్తి,అమ్మకాలు అరికట్టడానికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్‌శాఖ వారు ఈ క్రింది అధికారులతో ప్రత్యేక స్పెషల్ టాస్కోఫ్ఫర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్‌రాజు 8712656807, 2. సిసిఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు 8712656810, 3. సిసిఎస్ ఎస్సై సుధాకర్ 8712573691 లకు ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు,వ్యక్తులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే టాస్కోఫ్ఫర్స్ ఫోన్ నెంబర్‌లకు లేదా స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడటంతో పాటు కీలక సమాచారం అందించిన వ్యక్తులకు పారితోషికాలను అందించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అదే విధంగా రైతులు విత్తనాలను వ్యవసాయ శాఖ నిర్దేశించిన దుకాణాల్లో మాత్రమే ఖరీదు చేయడం మంచిదని జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలు సరఫరా, అమ్మకాలు జరిపితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పిడి యాక్టు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# రోడ్డు, వాహన నియమాలు ఉల్లఘించిన సహించేది లేదు

- రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ముందుకుసాగుతున్న పోలీసులు
- కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు





**కరీంనగర్ ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలు నియంత్రణే లక్ష్యంగా కరీంనగర్ కమీషనరేట్ పోలీసులు ముందుకు సాగుతున్నారని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు అన్నారు. రోడ్డు, వాహన నియమ నిబంధనలు ఉల్లంఘించడం, ఓవర్ లోడ్, అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతుండటం వల్లనే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని, నియమ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల్లో మార్పు వచ్చేంత వరకు చర్యలు తీసుకునే ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కమీషనర్ కేంద్రంలోని ఓపెన్ థియేటర్ ఆవరణలో గురువారం శబ్దకాలుష్యానికి కారణమయ్యే సైలన్సర్లను బిగించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులు, డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారు, మెకానిక్‌లు, వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ.. శబ్దకాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను వాహనాలకు బిగించే మెకానిక్‌లపై కేసులు నమోదు చేస్తామన్నారు. శబ్దకాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను బిగించి రెండవసారి పట్టుబడిన వాహనదారుల వాహనాలను సీజ్ చేయడంతోపాటు, కేసులు నమోదు చేసి న్యాయస్థానాల్లో హాజరుపరుస్తామని హెచ్చరించారు.

**ఆటోలో డ్రైవర్ సీటు పక్కన ప్రయాణికులను కూర్చోనీయకూడదు..:** ఆటోలో డ్రైవర్ పక్కన ప్రయాణీకులను కూర్చోనీయకూడదని పోలీస్ కమీషనర్ అన్నారు. డ్రైవర్ సీటు పక్కన అదనంగా బిగించిన సీట్లను తొలగించే చర్యలు నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. డ్రైవరు తమ పక్కన అదనంగా బిగించిన సీట్లను స్వచ్ఛందంగా తొలగించాలని ఆదేశించారు. ఆటోడ్రైవర్లు తమ పక్కన ప్రయాణీకులను కూర్చోబెట్టుకోవడం వల్ల ఏకాగ్రతను కోల్పోయి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. నేటి నుండి ఆటోల్లో డ్రైవర్ పక్కన అదనంగా బిగించిన సీట్లను తొలగించే ప్రక్రియ ప్రారంభించాలని పోలు అధికారులకు కమీషనర్ ఆదేశించారు.

**శబ్దకాల్యుష్యానికి కారణమయ్యే సైలన్సర్లు తుక్కుతుక్కు..:** ఈ మధ్యకాలంలో శబ్దకాలుష్యానికి కారణమయ్యే సైలన్సర్లను బిగించిన వాహనాలు సుమారు 100 వరకు పట్టుబడ్డాయి. ఈ వాహనాలకు సంబంధించిన సైలెన్సర్లను గురువారం పోలీస్ కమీషనర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో రోడ్డు రోలర్‌తో తొక్కించి తుక్కు తుక్కు చేశారు. వేలాది రూపాయలు వెచ్చించి బిగించిన సైలెన్సర్లు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. శబ్దకాలుష్యంతో అనేక రకాల ప్రమాదాలు పోంచిఉన్నందున వాహనదారుల్లో మార్పు తీసుకువచ్చేందుకు ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని కమీషనర్ చెప్పారు. శబ్దకాలుష్యానికి కారణమయేన్య సైలెన్సర్లను రెండవ సారి బిగించి పట్టుబడిన వాహనాలు సీజ్ చేయడంతోపాటు మోటారు వాహనాల చట్టంతోపాటు, క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎస్.శ్రీనివాస (శాంతిభద్రతలు), ఎం.భీంరావు(సీఏఆర్) ఏసీపీలు బి.విజయ్‌కుమార్, సి.ప్రతాప్, ఇన్స్పెక్టర్లు తిరుమల్, నాగార్జునరావు, పలువురు మెకానిక్లు పాల్గొన్నారు.

# మహిళలు, విద్యార్థినుల రక్షణ, భద్రతలో షీటీంలు కీలకపాత్ర పోషిస్తున్నాయి

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు

**కరీంనగర్ ప్రభాతవార్త:** మహిళలు, విద్యార్థనుల రక్షణ, భద్రత విషయంలో షీటీంలు కీలకపాత్ర పోషిస్తున్నాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు అన్నారు. మహిళలు, విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను పోలీస్ శాఖలోని షీటీంల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కరీంనగర్ కమీషనరేట్ లోని షీటీంలో పనిచేస్తున్న వివిధ స్థాయిలకు చెందిన పోలీసులకు పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు నగదు రివార్డులను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ.. కమీషనరేట్‌లోని షీటీం పోలీసులు సమర్ధవంతంగా పనిచేస్తున్నారన్నారు. విద్యార్థినులు, మహిళలు ఏ ఆపద వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా షీటీం వాట్సాప్ నెంబర్ 87126 70759కు టెక్స్ట్ ద్వారా లేదా ఫోన్ ద్వారా సమాచారం అందించినా సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెంబర్‌ను విద్యార్థినులు, మహిళలు భద్రంగా దాచుకోవాలన్నారు. షీ టీంలకు చెందిన పోలీసులు మఫ్టీలో సంచరిస్తూ కంటికి కనిపించని అత్యాధునిక సాంకేతిక పరికరాలను వినియోగిస్తూ పోకిరీల ఆగడాలను వీడియో, ఫోటోల రూపంలో నిక్షిప్తం చేస్తున్నారని, ఈ ఆధారాలు న్యాయస్థానాల్లో సాక్ష్యాలుగా ప్రవేశపెట్టి పోకిరీలకు శిక్షలు విధించడమే చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు పోలీసులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగదు రివార్డులు అందుకున్న వారిలో ఎస్ఐ శ్రీనివాసరావు, ఏఎస్ఐ టి.విజయమణి, హెడ్ కానిస్టేబుల్ పరుశరాం, కానిస్టేబుళ్ళు ఏ.స్వప్న, ఎం.పుష్పలత, ఎం.కవిత, పి.స్నేహ, ఏ.సుజాత, కళ్యాణి, ఆర్.శ్రావణి, బి.శ్రీలేఖ, ఎండి.ఆరిఫ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి ఎస్.శ్రీనివాస్(శాంతిభద్రతలు), ఏసిపిలు బి.విజయకుమార్, సి.ప్రతాప్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కబడ్డీ పోటీలో కోరా పాఠశాల

# విద్యార్థులు ప్రతిభ

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా అంబేద్కర్ స్టేడియంలో బుధవారం జరిగిన సీఎం రూరల్ కప్ భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీలో చెందిన కోరా ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు పాల్గొని హోరాహోరిపోటీని ప్రదర్శించి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పోటీలో పాల్గొన్నా యోగేశ్వరి, దివ్య, సాయి శరణ్య, రాగిణి, శ్రీహిత, సాహితి, పూజితలను పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం, హరికృష్ణ, వంగళ సంతోష్‌రెడ్డి అభినందించారు. పిల్లలను చదువుతోపాటు ఆటల పోటీల్లో పాల్గొనేందుకు సహకరించిన తల్లిదండ్రులను, తగిన శిక్షణ ఇచ్చిన ఈటి దుర్గరాజును పాఠశాల యాజమాన్యం అభినందించారు. పాఠశాల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ.. చిన్నారులు వేసవి సెలవులను కూడా ఆటల పోటీల్లో పాల్గొనేందుకు వినియోగించుకొని ఇతర పాఠశాల విద్యార్థులకు గట్టి పోటి ఇచ్చి గెలుపొందారని ప్రశంసించారు.




# స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను విజయవంతం చేయండి

- రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షహర్ ప్రచార కార్యక్రమంతోపాటు రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛ శుక్రవారం నుంచి ఎనిమిది రోజుల పాటు నిర్వహించనున్న స్పెషల్ వానిటేషన్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలని రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్ బి.సుమన్ రావు కోరారు. ఈ మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం సిబ్బందితో సమావేశం నిర్వహిఇంచారు. పర్యావరణ హితంగా జీవన విధానం మల్చుకోవాలనే లక్ష్యంతో జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం వరకు మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షహర్ ప్రచార కార్యక్రమం నిర్వహించాలని కోరారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించడంతోపాటు శిథిలాలు తొలగించడం, రోడ్డు పక్కన తుప్పలు, పొదలు తొలగించడం, కాలువల్లో పూడిక తీత, శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు మేయర్ ఛాంబర్‌లో పారిశుద్ధ్య నిర్వహణపై సిబ్బందితో మేయర్, కమీషనర్ సమీక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ నారాయణ రావు, ఆర్ఓ రాయలింగు, సూపరింటెండెంట్ మనోహర్ తదితరులున్నారు.

# మే 20న లీగల్ లిటరసీ క్యాంప్ నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మే 20న నిర్వహించే లీగల్ లిటరసీ క్యాంప్‌ను అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ ఎం.అర్జున్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ఎంబి గార్డెన్‌లో ఈ నెల 20న ఉదయం 9.30గంటలకు లీగల్ లిటరసీ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తామని, ఇందులో అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల హక్కులు, వారి సమస్యలకు చట్టప్రకారం పరిష్కారం కోసం వారికి సలహా ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ ఎం.అర్జున్ పేర్కొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



**కరీంనగర్ ప్రభాతవార్త:** గ్రామాలను పచ్చని చెట్లతో చెత్తరహితంగా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పేర్కొన్నారు. గురువారం గన్నేరువరం మండల కేంద్రంలో సానిటేషన్, మన ఊరు మనబడి, నర్సరీలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రామాలలో ప్రతివార్డు పచ్చని చెట్లు ఆహ్లాదకరమైన వాతావరణంతో చెత్తచెదారం లేకుండా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు సానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించాలని, మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణ పనులను రానున్న విద్యా సంవత్సరంలోగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్దం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, ఎంపీడీఓ, తహసిల్దార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలి

- అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

**కరీంనగర్ ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొనేలా చూడాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు. గురువారం కరీంనగర్ పట్టణంలోని 54వ డివిజన్ కాశ్మీర్ గడ్డలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నందున కంటి సమస్యలు ఉన్న వారందరూ శిబిరాలలో కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి చూపుకు సరిపోయే రీడింగ్ అద్దాలను అప్పటికప్పుడే ఇవ్వడం జరుగుతుందని, ప్రిస్కిట్ అద్దాలను వారం రోజుల్లోగా అందజేయడం జరుగుతుందని అన్నారు. కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి మెప్మా కార్యాలయ కోఆర్డినేటర్ అనిత, దీప, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నీటి సమస్య తీర్చాలంటూ ఖాళీ బిందెలతో రోడ్డు ఎక్కిన మహిళలు

- సమస్యను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో గత 5 రోజులుగా రోడ్డు ఎక్కి నిరసన తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల కొత్తపల్లిలోని 4 వార్డులలో మంచినీటి సమస్యతో గత ఐదు రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు. ఐదు రోజులుగా నల్ల నీళ్ళు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్న మహిళలు స్థానిక ప్రజా ప్రతినిధులకు నాయకులకు అధికారులకు సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. సమస్యను పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు మాట్లాడుతూ.... గత ఐదు రోజులుగా కొత్తపల్లి ప్రాంతంలో నిత్యావసరమైన నల్ల నీరు రాక అనేక అవస్థలు పడుతున్న పట్టించుకునే నాధుడు లేదని మహిళలు అన్నారు. వెంటనే మంచినీటి సమస్యను పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మహిళలకు నచ్చజెప్పి అందర్ని ఇండ్లకు పంపించారు. ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన మహిళలకు యూత్ కాంగ్రెస్ నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సజ్జాద్ మహమ్మద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, రంజీత్ రెడ్డి, మహిళలు భోగ లలిత, రమ, రాజేశ్వరి, రబ్బాని, సుందరమ్మ, స్వరూప, షబానా, కళ్యాణి, రాణి, తార, బబ్బి, సల్మాన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించరాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటకు రావొద్దని, మధ్యాహ్నం 12గంటల నుంచి 3గంటల మధ్యలో ఎట్టి పరిస్థితుల్లో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. అలాగే చిన్నారులు, వయో వృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజూ మూడు లీటర్ల నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటకు వెళ్లే టప్పుడు గొడుగు లేదా టోపీని ధరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండాద జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండలో పని చేసే కార్మికులు తరుచుగా నీటితోపాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని, తద్వారా వడదెబ్బ నుంచి శరీరాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.

# హుజురాబాద్ డివిజన్‌లో ఎరువుల దుకాణాల ముమ్మర తనిఖీలు

- నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు...ఏడిఏ సునీత





**జమ్మికుంట, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్ మండలాలలో మండల సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు గురువారం ఎరువుల దుకాణాలలో ముమ్మరంగా తనిఖీలు చేసారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఖరీఫ్ సీజన్ ముందే నకిలీ విత్తనాలు, నకిలీ పెస్టిసైడ్స్ అరికట్టేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఏడిఏ సునీత తెలిపారు. జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల వ్యవసాయ శాఖ అధికారులు జి గోవర్ధన్ రెడ్డి, బి రజిత, సంబంధిత అధికారులతో ముమ్మర తనిఖీలు చేసారు. జమ్మికుంట మండలంలోని 40 ఫర్టిలైజర్ షాపులలో పట్టణంలోని 10షాపులలో ఎరువుల దుకాణాలు తనిఖీ చేసారు. ఈ తనిఖీలలో సీడ్ విత్తనాల స్టాక్ రిజిస్టర్లు, పెస్టిసైడ్ స్టాక్ రిజిస్టర్లు, ఫర్టిలైజర్ స్టాక్ రిజిస్టర్‌లతో పాటు బిల్ బుక్కులను నిశితంగా పరిశీలించి సంబంధిత ఫర్టిలైజర్ షాపులకు సర్టిఫికేషన్ ఆమోదించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ నిబంధనలకు కట్టుబడి రైతులకు ఎం.ఆర్.పి ధరలకే అమ్మకాలు జరపాలని, కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు రసీద్ ఇవ్వాలని ఏవో గోవర్ధన్ రెడ్డి ఆదేశించారు. సంబంధిత ఎరువుల దుకాణం వ్యాపారాలకు సంబంధించిన లైసెన్స్‌లు గడువు ముగిసిన షాపుల వారు రెన్యూవల్ చేసుకోవాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. హుజురాబాద్ మండలంలో ఉన్న 35 ఎరువుల దుకాణాలలో వ్యవసాయ అధికారి సిహెచ్ సునీల్ కుమార్ తనిఖీలు ప్రారంభించారు. వీణవంక మండలంలో ఉన్న 55 ఫర్టిలైజర్ దుకాణాలలో గురువారం నుండి వ్యవసాయ శాఖ అధికారి చెర్ల గణేష్ మండల కేంద్రంలోని షాపులను తనిఖీ చేసారు. కమాలాపూర్ మండలంలో కొనసాగుతున్న 55 ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన రికార్డులను పరిశీలించారు. సైదాపూర్ మండలంలో 15 ఫర్టిలైజర్ షాపు దుకాణాలు ఉండగా మండల కేంద్రంలో ఉన్న ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారిని రాయి వైదేహి దుకాణంలోని స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. హుజురాబాద్ డివిజన్‌లో 225 ఫర్టిలైజర్ దుకాణాలు లైసెన్స్‌లు పొంది అధికారికంగా అమ్మకాలు జరుపుతున్నట్లు ఏడిఏ సునీత వెల్లడించారు. రేపు రానున్న ఖరీఫ్ సీజన్‌లో ఏ ఒక్క దుకాణంలో విత్తనాలపై గానీ, క్రిమిసంహారక మందులపైగానీ రైతుల నుండి ఫిర్యాదు వస్తే శాఖపరమైన చర్యలు కఠినంగా తీసుకోవడం జరుగుతుందని, షాపుల లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని ఏడిఏ సునీత, ఏవో గోవర్ధన్ రెడ్డిలు హెచ్చరించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం దళితబంధు పథకం కింద ఉత్సాహంతో మేజర్ గ్రామపంచాయితీలతో పాటు మండల కేంద్రంలో కొత్తగా ఎరువుల దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. డివిజన్ పరిధిలో ఎక్కడ రైతులకు అన్యాయం జరిగిన సంబంధిత వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

తండ్రి వెన్నుపూస వ్యాధితో.... కొడుకు కాలి నరాలు తెగి

# ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు

- పవర్‌లూం కార్మికుడి దీనావస్థ - దాతల కోసం ఎదురుచూపులు



**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలం కేసీఆర్‌నగర్‌లోని డబుల్ బెడ్‌రూం ప్లాట్‌లో నివాసం ఉంటున్న పోగుల నర్సింహస్వామి అనే పవర్‌లూం కార్మికుడి దీనగాథ.. గత సంవత్సరన్నర క్రితం నర్సింహస్వామి వెన్నుపూస వ్యాధితో మంచానికే పరిమితమయ్యాడు. చేస్తున్న పవర్‌లూం పనికూడా చేయలేని పరిస్థితిలో సిరిసిల్లలో కిరాయికి ఉండేవాడు. అయితే డబుల్ బెడ్‌రూం ప్లాట్ రావడంతో కేసీఆర్ నగర్‌కు షిఫ్ట్ అయ్యాడు. నర్సింహస్వామి పనిచేయలేని స్థితిలో ఉండడంతో కుమారుడు పోగుల అజయ్ సిరిసిల్లలో ఓ షాపులో పనిచేస్తూ కుటుంబానికి అండగా ఉంటున్నాడు. ఈ క్రమంలో రెండు నెలల క్రితం టెక్స్‌టైల్ పార్కు నుండి సిరిసిల్లకు వస్తున్న క్రమంలో కుక్కను ఢీకొట్టి బైక్‌పై నుంచి కిందపడిపోయాడు. దీంతో కాలిలో నాలుగు నరాలు తెగిపోవడంతో పాటు ఎముకలు విరిగాయని వైద్యులు తెలిపారు. వేములవాడతో పాటు స్థానిక సిరిసిల్లలో కూడా వైద్యం అందించినప్పటికీ నరాలకు సంబంధించి హైదరాబాద్‌లో మాత్రమే చికిత్స జరుగుతుందని వైద్యులు తెలిపారు. ఆర్థికంగా కుంగిపోయిన కుటుంబానికి లక్షలతో కూడుకున్న ఆపరేషన్ చేయించుకోవడం ఇబ్బందికరంగా మారింది. తన కుమారుడి కాలు చికిత్స కోసం దాతలు స్పందించి తోచిన సాయాన్ని అందించాలని అలాగే మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి చికిత్సకు తోడ్పడాలని తండ్రి నర్సింహస్వామి వేడుకుంటున్నాడు.

# నిర్దేశిత ప్రభుత్వ కార్యక్రమాలు కట్టుదిట్టంగా అమలు

- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

- ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో జడ్పీ సర్వసభ్య సమావేశం




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్దేశిత ప్రభుత్వ కార్యక్రమాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. గురువారం ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే చర్యలు తీసుకుంటుందని, అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పది వేల పరిహారం అందిస్తామని, మొదటి విడత కింద జిల్లాలో 5,790 మంది రైతులకు 6910.02ఎకరాలకు 6కోట్ల 91లక్షలు మంజూరు చేశామని, రెండవ విడత కింద జిల్లాలో 17వేల560 మంది రైతులకు చెందిన 21వేల 948 ఎకరాల పంట నష్టపరిహారం కోసం ప్రతిపాదనలు పంపినట్లు, రైతుల ఖాతాల్లో నేరుగా పరిహారం అందజేస్తామని తెలిపారు. మిషన్ భగీరథ కింద ఇంటింటికి తాగునీటి సరఫరా చేస్తున్నామని, నీటి సరఫరా ఇబ్బంది ఉన్న కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లను ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 3.45లక్షల మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. మానసిక ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం సైక్రియాటిస్ట్‌ను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో త్వరలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం, డయాగ్నస్టిక్ హబ్ ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో వచ్చే చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ఇక నుంచి ప్రతి రోజు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే విధంగా పటిష్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్ర స్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా తమ పరిధి మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జడ్పీ సమావేశంలో పాల్గొన్న ఓదెల జడ్పిటిసి గంట రాములతోపాటు, పలువురు జడ్పిటిసిలు సమస్యలపై దృష్టికి తీసుకు వచ్చారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జడ్పి సీఈవో శ్రీనివాస్, జడ్పిటిసిలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- సోషల్ మీడియాలో దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి - చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**గంగాధర ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని బూర్గుపల్లి గ్రామంలోని స్వగృహంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా, యూత్ విద్యార్థి విభాగాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలౌతున్నాయని అన్నారు. తెలంగాణాను అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్‌దే నన్నారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. తెలంగాణ ఉద్యమం రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అభివృద్ధి సంక్షేమ ఉద్యమం తెలంగాణలో కొనసాగుతుందని అన్నారు. నెర్రెల బారిన నేలలు, బీడు భూములు కనిపించేవని, ముఖ్యమంత్రి కెసిఆర్ దృఢ సంకల్పంతో తెలంగాణలో నేడు పచ్చబడ్డాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ ఏడెండ్లలో కేవలం ఆసరా పెన్షన్లు 48 వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసి కేవలం మూడు సంవత్సరాలలో పూర్తి చేసి రైతులకు నీళ్ళు అందించడం జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు సుంకె అనిల్, ద్యావ మధుసుదన్, కార్యకర్తలు ఉన్నారు.



# మెరుగైన వేతన, అలవెన్స్‌ల ఒప్పందానికి బిఎంఎస్ కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త.

నేడు 11వ వేజ్‌బోర్డు 10వ కమిటీ సమావేశం కోల్ కత్తాలో జరుగనుందని, ఇందులో మెరుగైన వేతన, అలవెన్స్‌ల ఒప్పందానికి బిఎంఎస్ కృషి చేస్తుందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియా వర్క్ షాప్‌లో గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 19శాతం మినిమం గ్యారెంటెడ్ బెనిఫిట్ చారిత్రాత్మకమైన ఒప్పంద మని, ఇందుకు బిఎంఎస్ కృషి, కార్మికుల పోరాటాల వల్లనే సాధ్యమైందని అన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, బొగ్గు బకాయిలు 25వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఆకుల హరిణ్, సాయివేణి తిరుపతి, తుమ్మ గట్టయ్య, రేణికుంట్ల శ్రీనివాస్, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, నూతి శ్రీమన్నారాయణ, సల్వాజ్ మనోహర్ రావు, బానోతు రంజిత్ కుమార్, జెల్ల తిరుపతి, ఎల్లావుల కోటయ్య, పోతరాజు భాస్కర్, ఆరెల్లి వెంకటరాజం, చీకట్ల మల్లేశం తదితరులున్నారు.



# అక్రమ మట్టి తవ్వకాల్లో అధిక పార్టీ నేతల అనుచరులు

- కోట్లల్లో సహజ సంపద దోపిడీ
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- బిజెపి నేత పల్లె సదానందం ధ్వజం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి నియోజక వర్గంలో జరుగుతున్న అక్రమ మట్టి వ్యాపారం వల్ల కోట్ల రూపాయల్లో డబ్బులు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల జేబుల్లోకి వెళ్తున్నాయని బిజెపి దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆరోపించారు. గురువారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లి, రాఘవాపూర్ గ్రామాల్లో ఇటుక బట్టి యాజమానులు ఎలాంటి వే బిల్లులు, అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నారని, ఇదే విషయాన్ని అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని, దీంతో పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. తెల్లారితే ఒకరిపై మరొకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి మనోహ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు బినామీ పేర్లతో తమ అనుచరుల పేరు మీద మట్టి మాఫియాను పెంచి పోషిస్తున్నారని ధ్వజమెత్తారు. అక్రమ మట్టి దందాల వల్ల గ్రామ పంచాయతీలకు చెందాల్సిన గ్రాంట్లు అందడం లేదని వివరించారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆ ధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అక్రమ సంపాదనను పక్కన పెట్టి గ్రామాల అభివృద్ధి నిజాయితీగా పాటుపడాలని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలకు సదానందం హితవు పలికారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పర్శ సమ్మయ్య, జిల్లా నాయకులు పెంద్యాల కుమార్, కోదాటి వెంకటేశ్వర్ రావు, వడకాపురం ఆనంద్, బండ కరుణాకర్, తదితరులున్నారు.

# ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు ఐఎన్‌టియుసి నేతల వినతి



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో యూనియన్ వైస్‌ప్రెసిడెంట్ కచ్చకాయల సదానందం ఆధ్వర్యంలో జిడికె 2, 2ఎ, ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్‌కు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రాజెక్ట్‌లో ప్రవేశ పెట్టిన ప్రైవేట్ షవల్, డోజర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, వేసవి దృష్ట్యా కార్మికులకు పని ప్రదేశాల వద్ద మజ్జిగ ప్యాకెట్లు అదనంగా ఒకటి ఇవ్వాలని, రంజన్ల ద్వారా తాగునీటిని అందించాలని, ఓఆర్ఎస్ పంపిణీ చేయాలని, రెస్ట్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. వినతి అందించిన వారిలో నాయకులు టైసన్ శ్రీను, పోతరబోయిన సమ్మయ్య, అన్వేష్, బూర జగన్మోహన్, నీరటి సాగర్, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, దేవేంద్రచారి, జనగామ రాజేశం, సుంకరి మొగిలి, జన్ను మహేష్, తిప్ప రావు, రాజు, తాళ్ల కుమార్, పృథ్వీ రెడ్డి, అక్కపాక సంపత్, సొల్లూరి సతీష్, జనగామ స్వప్న తదితరులున్నారు.

# యువజన కాంగ్రెస్ 5వ ఇంక్లయిన్ పట్టణ అధ్యక్షునిగా శ్రీనివాస్



గోదావరిఖని, ప్రభాతవార్త.

యువజన కాంగ్రెస్ 5వ ఇంక్లయిన్ పట్టణ కమిటీ అధ్యక్షులుగా కుకట్ల శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ యువజన కాంగ్రెస్ 5వ ఇంక్లయిన్ పట్టణ కమిటీ అధ్యక్షులుగా కుకట్ల శ్రీనివాస్ యాదవ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా ఈ నియామకపు ఉత్తర్వులను కుకట్ల శ్రీనివాస్‌కు అందించారు. ఈ సందర్భంగా 5వ ఇంక్లయిన్ పట్టణ కమిటీ పరిధిలోని అయిదు డివిజన్లలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయడంతోపాటు, రానున్న రోజుల్లో రామగుండంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు చుక్కల శ్రీనివాస్, పాతపల్లి రవి యాదవ్ తదితరులున్నారు.

# యువశక్తిని మేల్కొలిపే దిశగా ఆన్‌లైన్ క్విజ్



గోదావరిఖని, ప్రభాతవార్త.

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌ను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి రవి యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దెల్లి తేజస్విని తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ వాల్ పోస్టర్‌ను యువజన కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ పోటీ పరీక్షకు రిజిస్ట్రేషన్ వెబ్ లింక్‌తో కూడిన ఎస్ఎంఎస్‌ను పొందేందుకు 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని, ఈ పోటీ పరీక్ష జూన్ 2వ తేదీన ఉదయం 10 నుంచి సాయంత్రం 6గంటల వరకు జరుగుతుందని, మొదటి బహుమతిగా ల్యాప్‌టాప్, రెండవ బహుమతిగా స్మార్ట్ ఫోన్, 3వ బహుమతిగా ట్యాబ్‌లెట్‌తోపాటు ప్రోత్సాహక బహుమతులుంటాయని తెలిపారు. రామగుండం నియోజక వర్గంలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. సమావేశంలో నాయకులు చుక్కల శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, ఎంచర్ల మహేష్, అడప సాయి కిరణ్, దూళికట్ట సతీష్, మాదరవేన కిరణ్, పీక శివ, లడ్డూ, ఎన్ఎస్‌యుఐ నాయకులు మెంటం ఉదయ్, బైరి మల్ల దుర్గా, ఊదరి నరేష్, చెన్న శ్రీనివాస్, వేముల రఘు, సకినాల అరుణ్, రామ్ తదితరులున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన జడ్పిఫ్లోర్‌లీడర్



నెక్కొండ, మే 18, ప్రభాతవార్త

మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన పిట్టల రామసస్వామి కుమారుడు శ్రీనాథ్- వాసవి వివాహ రెసెప్షన్ వేడుకకు జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన చార్ల పెద్ద శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నేడు వారి దశ దిన కర్మకు హాజరై నివాళ్లర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, గుంటుక సోమయ్య, సొసైటి చైర్మన్ గంట దామోదర్‌రెడ్డి, సర్పంచ్ గీతా భాస్కర్, నాయకులు మోహన్‌రెడ్డి, భద్రయ్య, సుధీర్‌రెడ్డి, మాంరపల్లి కొమ్మాలు, రాజు పాల్గొన్నారు.

# సిటీ కేబుల్ 10టివి విలేఖరి కుటుంబాన్ని పరామర్శించిన

## టియూడబ్ల్యుజెహెచ్ 143 ఎండపల్లి యూనియన్

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన 10టివి విలేఖరి బాలసాని చంద్రమౌళి గౌడ్ అమ్మమ్మ బొమ్మగాని మధురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను గురువారం ఎండపల్లి మండల టీయూడబ్ల్యుజెహెచ్ 143 యూనియన్ సభ్యులు పరామర్శించారు.మృతురాలి కుటుంబ సభ్యులు బొమ్మగాని వెంకట్‌గౌడ్,చంద్రయ్యగౌడ్,తిరుపతిగౌడ్‌లను టీయుడబ్ల్యుజెహెచ్ 143 యూనియన్ అధ్యక్షుడు నాగసముద్రాల శ్రీనివాస్ విశ్వకర్మ,ప్రధాన కార్యదర్శి తుమ్మ శ్రీనివాస్‌చేనేత,ఉపాధ్యాక్షుడు బెత్తపు లక్ష్మిరాజం,కంటె ప్రశాంత్,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# వసూళ్ల మీదున్న ధ్యాస సౌకర్యాల మీద లేదు

పాలకుర్తి, ప్రభాతవార్త.





వసూళ్ల మీదున్న ధ్యాస సౌకర్యాల మీద లేదనేటువంటి ఆరోపణలు కన్నాల టోల్‌గేట్‌పైన వ్యక్తమవుతున్నాయి. పెద్దపల్లి, గోదావరిఖని మధ్యలో కన్నాల వద్ద ఉన్నటువంటి హెచ్‌కెఆర్ టోల్‌గేట్‌పై పలు అభ్యంతరాలు, ఆరోపణలు వస్తున్నాయి. గత తొమ్మిది సంవత్సరాల క్రితం కన్నాల వద్ద టోల్ గేట్ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు యాజమాన్యం రాజీవ్ రహాదారిపైన ప్రయాణించే వారి కోసం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. పార్కింగ్ స్టాండ్ లేకపోవడంతోపాటు, టాయిలెట్స్ కూడా లేవు. నామమాత్రంగా ఒక టాయిలెట్‌ను ఏర్పాటు చేశారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా నిర్మించాల్సిన టాయిలెట్స్‌ను కేవలం నామమాత్రం ఒక కామన్ టాయిలెట్ నిర్మించి యాజమాన్యం చేతులు దులుపుకుంది. టాయిలెట్‌కు వెళ్లే దారి గానీ, సూచికలు గానీ కూడా లేకపోవడంతో ప్రయాణికులు సిబ్బందిని అడిగేందుకు మొహమాట పడుతున్నారు. దీనికి తోడు పార్కింగ్ స్టాండ్ లేకపోవడంతో ప్రయాణికుల వాహనాలే కాకుండా అందులో పని చేసే సిబ్బంది వాహనాలు కూడా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్నాయి. అనునిత్యం టోల్‌గేట్ వద్ద విధులు నిర్వహించే సెక్యూరిటీ గార్డుల కోసం ఎలాంటి నిర్మాణం లేకపోవడంతో ఎండలో నిలబడుతూ, అటు వర్షంతో తడుస్తూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. టోల్‌గేట్ నుంచి బసంతనగర్ బస్టాండ్ వరకు ఏర్పాటు చేసిన లైటింగ్ ఏమాత్రం సరిపోవడం లేదు. కొన్ని లైట్లు మాత్రం అలంకార ప్రాయంగా ఉన్నాయి. రాత్రి వేళల్లో రోడ్డుకు రెండు వైపులా వెలగాల్సిన లైట్లు కేవలం ఒకవైపు మాత్రమే వెలగడంతో రోడ్డు వద్ద చీకటి మయంగా కనిపిస్తుంది. బసంతనగర్ బస్టాండ్ వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాల్సినప్పటికీ కేవలం ఒక హాలోజన్ లైట్‌ను ఏర్పాటు చేసి టోల్ గేట్ యాజమాన్యం చేతులు దులుపుకుందనే ఆరోపణలు ఉన్నాయి. గత కొన్ని నెలల క్రితం సరైన లైటింగ్ లేకపోవడం మూలంగా ఒక మహిళ రోడ్డు దాటుతుండగా అతి వేగంగా వచ్చి ఓ లారీ ఆమె ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో ఆ మృతి చెందింది. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని చాలా సార్లు యాజమాన్యానికి స్థానికులు మొర పెట్టుకున్న యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన లేదని వారు ఆరోపిస్తున్నారు. అలాగే టోల్‌గేట్ నుంచి ధర్మారం క్రాస్ రోడ్డు వరకు లైటింగ్ ఏర్పాటు చేయాల్సినప్పటికీ ఆ ప్రయత్నాలు కూడా ఇంత వరకు జరగకపోవడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం విపరీతమైన ఎండలు కొడుతున్న నేపథ్యంలో కూడా టోల్ గేట్ వద్ద యాజమాన్యం మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయకపోవడంపై వాహనదారులు విమర్శలు గుప్పిస్తున్నారు. అనుకోని విధంగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఎలాంటి నివారణ చర్యలు కూడా లేవనేటువంటి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అన్నింటి కంటే ప్రధానమైంది ప్రమాదాలు జరిగినప్పుడు టోల్‌గేట్ యాజమాన్యం విధిగా అంబులెన్స్‌ను ప్రమాదం స్థలికి పంపాల్సి ఉంటుంది. కానీ ఈ మధ్య కాలంలో ప్రమాదం జరిగిన ప్రాంతం మన పరిధిలో లేదంటూ అంబులెన్స్ పంపడం లేదు. దీంతో క్షతగాత్రులు ఒక్కోసారి మృతిచెందే అవకాశాలు లేకపోలేదు. రెండు వైపుల సర్వీస్ రోడ్డు ఉండాల్సినప్పటికీ కేవలం ఒకవైపే సర్వీస్ రోడ్డు ఉండి మరోవైపు సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. అలాగే స్థానికులకు జారీ చేసే లోకల్ పాస్ విషయంలో కూడా యాజమాన్యం రోజుల తరబడి తమ అప్లికేషన్లను నాన్చుతుందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా టోల్ గేట్ ఉన్నందున స్థానిక యువకులకు ఉపాధి కల్పించాల్సి ఉంటుంది. కానీ యాజమాన్యం ఇటీవల సంస్థలో పని చేస్తున్న కొంత మందిని తొలగించడంపై కూడా పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### సరైన సౌకర్యాలు కల్పించకపోతే ఆందోళనలు చేయాల్సి వస్తుంది

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్**

కేవలం ధనార్జనే ధ్యేయంగా కాకుండా కన్నాల టోల్‌గేట్ యాజమాన్యం సౌక ర్యాలను కూడా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఉందని, సరైన సౌకర్యాలు తక్షణమే యాజమాన్యం కల్పించాలని, లేని యెడల టోల్‌గేట్ వద్ద ధర్నా చేపట్టాల్సి వస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం అన్నారు.



యాజమాన్యం ప్రయాణికులకు తక్షణమే సరైన టాయిలెట్స్ నిరి ్మం చాలని, వీటితో పాటు ఇతర మౌళిక వసతులన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగినప్పుడు టోల్ గేట్ యాజమాన్యం ఎలాంటి మీనామేషాలు లెక్కించకుండా అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని, క్షతగాత్రులకు తగిన సమయంలో వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ పరిధికాదంటూ అంబులెన్స్ పంపించడంలో నిర్లక్ష్యం వద్దని హెచ్చరించారు.

### టోల్‌గేట్ వద్ద అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

**- హెచ్‌కెఆర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మెనేజర్ నవీన్**

కన్నాల టోల్‌గేట్ వద్ద అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని హెచ్‌కెఆర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మెనేజర్ నవీన్ వార్తతో అన్నారు. టాయిలెట్ నిర్మాణం కూడా ఉందని, కాకపోతే పురుషులకు, మహిళలు విడిగా లేవని అన్నారు. తాగునీటి విషయంలో తమ ప్యాంట్రీ వద్ద ఫ్రిజ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మిగతా వసతులు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు.




## చెక్‌డ్యాంను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి

**- కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



రైతులకు సాగునీరు అందించి వారి భూములను సస్యశ్యామలం చేయాలనే తలంపుతో ప్రభుత్వం చేపట్టిన చెక్‌డ్యాంల నిర్మాణాలు మద్యలోనే నిలిచిపోతున్నాయని వీటిని త్వరితగిని నిర్మాణపనులు పూర్తి రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మంథని డివిజన్‌లోని ముత్తారం మండలం ఓడేడ్ మానేరులో నిర్మాణం మద్యలో ఆగిన చెక్‌డ్యాంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానేరు నదిపైన నిర్మాణం చేపట్టిన చెక్‌డ్యాంలు ఎక్కడా పూరి ్తకాలేని మంథని మండలం గోపాల్‌పూర్ వద్ద నిర్మించిన చెక్‌డ్యాం వరదల్లో కొట్టుకపోయిందిని అదేవిధంగా ఓడేడ్ వద్ద నిరి ్మంచిన చెక్‌డ్యాం అదేపరిస్థితిలో ఉందన్నారు. దీనిపై ఇరిగేషన్ అదికారులు స్పందించి రైతులకు ఉపయోగపడే చెక్‌డ్యాంలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన అన్నారు. వచ్చే వర్షాకాలం లోపు చెక్‌డ్యాం పనులు పూర్తి చేస్తే ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అన్నివిధాలుగా చెక్‌డ్యాంలు ఉపయోగపడుతాయని ఆయన అన్నారు. జిల్లాలో మానేరునదిపైన అసంపూర్తిగా ఉన్న చెక్‌డ్యాంలను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. త్వరలో జిల్లా కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో రైతులతో మానేరునదిపైన అంసంపూర్తిగా ఉన్న చెక్‌డ్యాంలను సందరి ్శంచే కార్యక్రమాన్ని చేపట్టుతామని ఆయన తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బహుజనులు ఏకమైతే సహించలేకపోతున్నారు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలో బహజనులు ఏమైతే కాంగ్రెస్ నాయ కులు సహించలేకపోతున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో కేవలం ఒకే వ్యక్తి విగ్రహాలను ఏర్పాటుచేసిన విషయం నిజం కాదా అన్నారు. ప్రస్తుతం తమ నాయకుడు పుట్ట మదు మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తూ వారి గురించి ప్రజలకు వివరిస్తున్నాడని అయన అన్నారు. నియోజక వర్గంలో10వేల ఇండ్ల కట్టించామని చెపుతున్న కాంగ్రెస్ నాయకులు అవి ఎక్కడ కట్టారో చూపించాలన్నారు. బిపి మండల ్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో బహుజనులు తరలిరావటాన్ని కాంగ్రెస్ నాయకులు సహించలేకపోతున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మాయంలో ప్రతిపక్షనాయుల ఇండ్లపైన దాడులు చేసిన సంఘటనలు మర్చిపోలేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కోఅప్షన్ సభ్యుడు ఎస్‌కె యాకూబ్, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు బాబా, ఎండి ఫయాజ్, ఆసిఫ్, ఇర్పాన్, షేక్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బ్రెడ్‌రూంలలో మౌళిక వసతులను త్వరగా ఏర్పాటు చేయాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ**


సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మున్సిపల్ పరిది లోని పెద్దూరులోని డబుల్ బ్రెడ్ రూంలలో మౌళిక వసతులను త్వరగా పూర్తి చేసి లబ్దిదారులకు ఎంపిక నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. గురువారం పెద్దూర్‌లోని డబుల్ బ్రెడ్‌రూంలను పరిశిలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ డబుల్‌బ్రెడ్ రూంలలో పెండింగ్ పనులను పది రోజుల లోపు పూర్తి చేయాలని అన్నారు. పనులు పూర్తి చేసిన తరువాత లబ్ధదారులను డ్రా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారయణ, మాదవి, మురళి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో ఆగస్టు 2023-24వ విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్, కన్వీనర్ ఎ. నర్సింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి జూన్ 10 వరకు వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, జులై ఆగస్టు 01 నాటికి 14 సంవత్సరాలు వయస్సు పూర్తయిన వారు అర్హులని, అభ్యర్థులు తమ సొంత సెల్‌పోన్ నెంబర్లు ఉపయోగించాలని, రిజిస్ట్రేషన్ చేసిన ప్రతీ అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ ఐటిఐలలో ఆప్షన్లు ఎంచుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జగిత్యాల రూరల్ ఎస్సై సస్పెన్షన్‌పై.. మల్లాపూర్ బంద్ విజయవంతం

మల్లాపూర్ - ప్రభాతవార్త :
జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన మల్లాపూర్ బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వ్యాపార, వాణిజ్య, సంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్ పాటించి మద్దతు పలికారు. మండల ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ పిలుపుకు మద్దతు పలికి మండలకేంద్రంలో దుకాణాదారులు బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విహెచ్‌పి, భజరంగ్‌దళ్ నాయకులు మాట్లాడుతూ జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ సస్పెన్షన్ ఎత్తివేసి విధుల్లోకి తీసుకుని న్యాయవిచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఒక వర్గానికి చెందిన మహిళా మాటలు విని నాంపల్లి ఎమ్మెల్యేలు వచ్చి ధర్నాలు చేసి ఎలాంటి విచారణ లేకుండా పోలీస్ శాఖపై ఒత్తిడి తీసుకవచ్చి ఎస్సై అనిల్‌ను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న హిందూ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తెలిపారు. ఎస్సై అనిల్ సస్పెన్సన్ ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎంఆర్‌ఓ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్,



భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ నాయకులు కైరా నాగేష్, చిలివేరి నవీన్, బండి జైపాల్, గుండంపల్లి ఉపసర్పంచ్ వేణు, భజరంగ్‌దళ్ కార్యకర్తలు కాశారం భూమరెడ్డి, ఏట్టెం మధు, ఎట్టెల మహేంధర్, గగాండ్ల మణికంఠ, బాధినేని లక్ష్మిరాజం, ఏపూరి రంజిత్, గొట్టిపడతా రాకేష్, కైరా ఈశ్వర్, ఒల్లల రాజు, బుర్రి వెంకటేష్, ఇట్టెడి సాగర్, శేకర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై, డ్రైనేజిలలో చెత్తను పారవేయరాదు

### -మున్సిపల్ వైస్‌చైర్మెన్



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
రోడ్లపై, డ్రైనేజిలలో చెత్తను పారవేయరాదని మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయిని చంద్రశేఖర్‌రావు తెలిపారు. పట్టణంలోని 10వ వార్డులో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు గురువారం పర్యటించి చెత్తపై, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఇంటి వద్దనే చెత్తను వేర్వేరు చేసి ఆయా వార్డులకు వచ్చే మున్సిపల్ ఆటోలకు అందించాలన్నారు. రోడ్లపై, డ్రైనేజిలలో చెత్తను పారవేయవద్దని, ఇంటి పక్కన గల ఖాళీ స్థలాలో కూడా చెత్తను పారవేయవద్దని ఆ చెత్త వల్ల దోమలు తయారై ప్రజలకు ఆనారోగ్యంకు గురి అవుతారాని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా మార్చుదామని ఇందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ఇంజనీర్ విష్ణు, ముజిబ్, నిజాం సిఈఓ గంగరాణి, ఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ హ్యాండ్ జువెల్లర్ మార్చంట్ ఆసోసియేషన్ నూతన కమిటి ప్రమాణ స్వీకారం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :
మెట్‌పల్లి స్వర్ణకార సంఘ భవనంలో బుధవారం రాత్రి సిల్వర్ హాండ్ జువెల్లర్స్ మార్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు, ఎమ్మెల్యే తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరు కాగా నూతన కమిటి అధ్యక్షుడిగా ఇల్లెందుల శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా సుంకం మహేష్, ప్రధాన కార్యదర్శిగా తాడూరి శ్రీనివాస్, సహాయ క్యాదర్శిగా మల్యాల శేఖర్, కోశాధికారిగా తునికి ఆనంథ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ తన తండ్రి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు స్వర్ణకారులకు సంఘ భవన నిర్మాణానికి గాని, ఇతర సమస్యల పరిష్కారానికి గాని సహాకారం అందించారాని తాను కూడా ఏ సమస్య వచ్చిన తన వద్దకు తీసుకరావాలని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార రాష్ట్ర ఆర్గనైజర్ నాంపల్లి పెద్ద శ్రీనివాస్, మెట్‌పల్లి స్వర్ణకార సంఘ అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి పట్టణ స్వర్ణకార జువెల్లర్స్ సంఘ అధ్యక్షులు మురళి, బెజ్జారపు శ్రీనివాస్, ఇల్లెందుల కృష్ణమాచారి, ఐలారపు శ్రీనివాస్, ఇల్లెందుల కిషన్, రామోజి ప్రవీణ్, కోటగిరి తిరుమలచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త.
ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను గురువారం సిపిఎం ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం జిల్లా నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేస్తామని, లబ్ధిదారులను కూడా లాటరీ పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని, కానీ ఇప్పటి వరకు నిర్మాణం పూర్యాఇన డబుల్ బెడ్ రూం ఇండ్లకు విద్యుత్ సరఫరా, నీటి సరఫరా లేకపోవడం, రోడ్లు లేకపోవడం, ఎక్కడ పని అక్కడే ఉన్నప్పటికీ ఏదో ప్రజలను మభ్య పెట్టడానికి డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపిక ప్రక్రియ ముందు పెట్టి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. రెండు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు కూడా డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎంపికైన లబ్ధిదారులకు ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందిచి నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఎంపికైన లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఇవ్వాలని సిపిఎం పార్టీగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. క్యాక్రమంలో నాయకులు కల్లెపల్లి అశోక్, సీపల్లి రవీందర్, ఎస్.దిలీప్, కుమ్మరి నవీన్, సదయ్య తదితరులున్నారు.

## లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీని వెంటనే అరెస్ట్ చేయాలి

### - మహిళా రేజ్లర్లకు మద్ధతుగా ప్రజా సంఘాల నిరసన




పెద్దపల్లి, ప్రభాతవార్త.
మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సిఐటియు, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, డివైఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మహిళా రెజ్లర్స్ గత నెల రోజులుగా ఢిల్లీలో చేస్తున్న పోరాటానికి మద్ధతుగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వాద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యానర్‌తో నిరసన కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.ముత్యం రావు మాట్లాడుతూ రైజ్లింగ్ సమైక్య అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, మహిళా రెజ్లర్లు ఫిర్యాదు చేసిన ఎవ్వరూ పట్టించుకోనందున గత నెల రోజులుగా ఢిల్లీ కేంద్రంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారని, వారికి మద్ధతుగా తెలంగాణ రాష్రట వ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అధికార మదంతో మహిళా రెజ్లర్స్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట చేయాలని, రెజ్లింగ్ సమైక్య అధ్యక్ష పదవీ నుంచి తొలగించాలని, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, తద్వారా మహిళా రెజ్లర్స్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జి.జ్యోతి, జె.ప్రశాంత్, సీపల్లి రవీందర్, మోదంపల్లి శ్రావణ్, కల్లెపల్లి అశోక్, సీపల్లి దిలీప్, సురేష్, శంకర్, నవీన్, సూరి, వినయ్, ప్రదీప్, పృథ్వీరాజ్ తదితరులున్నారు.

## బిజెపి నేతకు సిఎం సహాయ నిధి చెక్కు అందజేసిన సంజయ్




మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గోపిడి రాజరెడ్డి ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రత్యేక చొరవతో సిఎం సహాయనిధి పథకం నుండి రూ.1లక్ష మంజూరు చేయించారు. కాగా మంజూరైన చెక్కును గురువారం మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల సంజయ్ బిజెపి నేత శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్బిఎస్ మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, టిఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు మేకల సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్, సీనియర్ నాయకులు క్యాతం జీవన్‌రెడ్డి, బొక్కల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

### - బిఆర్ఎస్ పార్టీ ప్రమాదబీమా చెక్‌ను అందజేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.
కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త తూముల నంబయ్య ప్రమాదవశాత్తు మరణించగా, బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి మంజూరైన చెక్‌ను మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 2లక్షల రూపాయల చె క్‌ను వారి భార్య తూముల శారదకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి



రామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్ మాదిరెడ్డి నర్సింహా రెడ్డి, సర్పంచ్ కవిత వెంకట్రాజం, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ రావు, నిమ్మనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుమార్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లు కోల్పోయిన బాధితులను పరామర్శించిన

బుగ్గారం,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలో బుధవారం రోజున షార్ట్ సర్క్యూట్‌తో పెసరి అశోక్,పెసరి పొందుల ఇళ్లు దగ్గం కావడంతో గురువారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి,అశోక్,పొందుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం జిల్లా విద్యుత్ అధికారులతో మాట్లాడారు. బాధితులకు తక్షణ సహాయం కింద రూ.6 వేలు ఆర్థికసాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ బుధవారం రోజున జరిగిన షార్ట్ సర్క్యూట్ వల్ల రెండు ఇల్లు దగ్ధం అయి ఆ రెండు కుటుంబాలు పూర్తిగా నిరాశ్రయులు కావడం జరిగిందని,కనీసం వారికి తినడానికి తిండి కూడా లేని పరిస్థితి ఏర్పడిందని,అయినప్పటికీ ఇక్కడికి ఒక్క అధికారి గాని వచ్చి చూసింది లేదని,ఈ రెండు కుటుంబాలకు చెందిన వారు చాలా పేదవారని, వెంటనే ట్రాన్స్ కో డిపార్ట్మెంట్ వారు స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంటనే ఈ సంఘటనపైన స్థానిక ఎమ్మార్వో విద్యుత్ అధికారుల నుండి నివేదిక తెప్పించుకొని ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పు రెండు కుటుంబాలకు రూ.10 లక్షలు నష్టపరిహారాన్ని అందించాలని,అదే విధంగా ప్రభుత్వం తరపున డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని ఆరెండు కుటుంబాలకు కాంగ్రెస్‌పార్టీ అన్ని విధాలా అండగా



ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.వీరి వెంట బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్,నర్స గౌడ్,అంజిత్,సంతోష్ ,రాజు,రాజన్న,భీమన్న,రమేష్,రవి తదితరులు ఉన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన

### జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

బుగ్గారం,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రోజున జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సందర్శించారు.అనంతరం రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పంట పండించి తీరా పంట కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువస్తే తేమ శాతం పేరిట రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,మిల్లర్ల తాలు,తప్ప పేరిట క్వింటాలుకు రెండు నుండి మూడు కిలోలు కటింగ్ చేస్తున్నారని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీసం నీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని,రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇన్ని కష్టాలు పడుతుంటే ఒక్క అధికారి కూడా సెంటర్ వద్దకు వచ్చి చూసింది లేదని,మిల్లర్లు క్వింటాలుకు మూడు నుండి నాలుగు కిలోలు కటింగ్ చేస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటుంటే మంత్రి కొప్పుల ఈశ్వర్ కనీసం స్పందించడం లేదని,ఇప్పటికైనా మంత్రి స్పందించి కటింగ్ పేరిట రైతుల కష్టాన్ని దోచుకుంటున్న మిల్లర్ల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని,రైతులను ఎటువంటి ఇబ్బందులకు గురి చెయ్యకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయ్యాలని ఈ సందర్భంగా డిమాండ్



చేశారు.ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్,నర్స గౌడ్,అంజిత్,సంతోష్ ,రాజు,రాజన్న,భీమన్న,రమేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి



చందుర్తి, ప్రభాతవార్త: నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో ఈ నెల 11వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రుద్రంగి మండలం మానాలకు చెందిన సిరికొండ రాజవ్వ గురువారం మృతిచెందింది. కుటుంబ సభ్యులందరూ పెద్ద గుట్ట బడే పహాడ్‌కు వెళ్తుండగా డీసీఎం వ్యాన్ బోల్తాపడడంతో గాయాలపాలు కాగా నిజామాబాద్ పట్టణంలో మనోరమ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఇప్పటికే క్షతగాత్రులకు మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. రాజవ్వ అంత్యక్రియల్లో వైస్ ఎంపీపీ భూమయ్య పాల్గొని 10 వేలు ఆర్థికసాయం అందించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మల్లాపూర్ - ప్రభాతవార్త : మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామ శివారు ప్రాంతంలో మండల కేంద్రానికి చెందిన పసునూరి వెంకటస్వామి చెట్టుకు ఉరివేసుకుని గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక సమాచారం మేరకు సంఘ స్థలానికి ఎస్సై నవీన్ ఆధ్వర్యంలో పోలీసులు చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు.

## గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ లింగమూర్తి మృతి



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఓదెల మండల దిశ రిపోర్టర్ సామ లింగమూర్తి గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం ఛాతిలో నొప్పి రావడంతో స్థానికంగా ఉన్న ఆర్ఎంపి ని సంప్రదించగా బిపి తక్కువ ఉంది ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. దీంతో బయటకు వచ్చి లింగమూర్తి ఒక్కసారిగా రోడ్డు మీద కుప్పకూలిపోయాడు. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. లింగమూర్తి గత 25 సంవత్సరాలుగా పలు పత్రికలలో రిపోర్టర్ గా పని చేశారు. లింగమూర్తికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. లింగమూర్తి మరణించిన విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కొలనూర్ తన స్వగృహానికి వచ్చి లింగమూర్తి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని అధైర్యపడవద్దు అని వారు ఓదార్చారు. పలువురు పాత్రికేయ మిత్రులు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు లింగమూర్తి పత్రిక రంగంలో ప్రజలకు ఎన్నో సేవలు చేశారని, వారి సేవలు మరువలేనివని వారు కొనియాడారు. కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరుగా విలపించారు. అనంతరం వారి అంత్యక్రియల్లో నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎస్‌సి, ఎస్‌టి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా వెంకటేష్



శంకరపట్నం, ప్రభాత వార్త: తెలంగాణ ఎస్‌సి, ఎస్‌టి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా శంకరపట్నం మండల పరిధిలోని వంకాయగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ బుర్ర వెంకటేష్ ను నియమించినట్లు తెలిపారు. ఇతని నియామకం గురువారం నుంచి అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు మైలారపు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండ్ర విజయ శంకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎస్‌సి, ఎస్‌టి వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన




తంగళపల్లి, ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు తంగళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వర్సరాం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ఎట్టి పరిస్థితిలో వాహనాలు ఇవ్వరాదన్నారు. మద్యం సేవించి, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయకూడదన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, ట్రాఫిక్ నియమాలపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు లక్ష్మారెడ్డి, వర్సరాం, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం కళ్యాణలక్ష్మి



చందుర్తి, ప్రభాతవార్త : నిరుపేదలకు కళ్యాణలక్ష్మి పథకం వరమని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో నలుగురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలను ఆదుకునేందుకు కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, తహసీల్దార్ మజీద్, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతులను వేగవంతం చేయాలి

హాలియా, ప్రభాతవార్త, మే 18:



మిల్లర్లు ధాన్యం దిగుమతులను వేగవంతంగా పూర్తి చేసి సహకరించాలని మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య అన్నారు. గురువారం హాలియాలోని వజ్రతేజ రైస్‌మిల్‌లో ధాన్యం దిగుమతులను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు లారీల నుంచి వెంటనే దిగుమతి చేసుకున్నట్లైతే మళ్లా లారీలు కొనుగోలు కేంద్రాలకు వెళ్తాయని త్వరితంగా దిగుమతులు చేసుకోవాలన్నారు. మిర్యాలగూడ పరిధిలోని రైస్‌మిల్లరున కూడా ధాన్యం దిగుమతుల్లో నిర్లక్ష్యం వహించకుండా వారికి ఇచ్చిన కోటాను పూర్తి చేయాలన్నారు. వారి వెంట తహసీల్దార్ మంగా, మిల్లర్స్ జిల్లా అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి తదితరులు ఉన్నారు.

## చెన్నకేశవ స్వామి పుణ నిర్మాణ పనులను పరిశీలించిన యాదాద్రి ప్రధాన స్థపతి

హాలియా, ప్రభాతవార్త, మే 18:



అనుముల మండలం పేరూరు గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి పుణ నిర్మాణంలో భాగంగా ఆలయ రాతి కట్టుబడి పనులను గురువారం యాదాద్రి ప్రధాన స్థపతి ఆ సుందర్ రాజన్ పరిశీలించారు. ఈసందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించి వివరాలను ఆలయ కమిటీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సీఏ అర్కపల్లి అంజనేయులు, అదిత్య అయ్యగారు, చిరంజీవి అదిత్య, యడవల్లి నాగరాజు, పసుల సోమయ్య, యడవల్లి శంకర్, పసుల పురుషోత్తం, తోట శేఖర్, గోపనబోయిన లింగయ్య, మనిమద్ది శంకర్, అర్కపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బీటెక్ యువకుడు మృతి

చిలుకూరు, మే ప్రభాతవార్త ;

మండల పరిధిలోని సీతారామపురం వద్ద కోదాడ-హుజూర్‌నగర్ రహదారిపై బుధవారం అర్ధరాత్రిసమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరుకు చెందిన పొందూరు ఉదయ్ (28) సీతారామపురంలో ఉన్న తన మిత్రున్ని కలిసేందుకు బుధవారం రాత్రి 10గంటల సమయంలో సీతారామపూరం వెళ్లాడు తిరిగి అర్ధరాత్రి సమయంలో చిలుకూరు వస్తుండగా గుర్తు తెలియని వాహనం అతని బైక్‌ని వెనుక నుండి ఢీ కొట్టడంతో ఉదయ్ ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. మృతుని బైక్‌పై ప్రయాణం చేస్తున్న మరో వ్యక్తికి తీవ్రగాయాలైనాయి. చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ హస్పటల్‌కు తరలించారు. మృతుడు బీటెక్ పూర్తి చేశాడు. ఉద్యోగ నిమిత్తం విదేశాలకు వెళ్లే సన్నాహాల్లో ఉన్నాడు. అతని మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. మృతుని తండ్రి పిర్యాద్ మేరకు కేస్ నమోద్‌చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.



# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ప్రారంభం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

రోటరీ క్లబ్ ఆఫ్ యాదగిరిగుట్ట, భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని తాళ్ల రాజశేఖర్‌రెడ్డి రోటరీ గవర్నర్, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.గీతారెడ్డి యాదగిరిగుట్ట ప్రారంభించారు. ఈ సందర్భంగా తాళ్ల రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. మొదటి స్టేజిలో క్యాన్సర్‌ను గుర్తించిన యెడల తగ్గే అవకాశం ఉందని అన్నారు. గీతారెడ్డి మాట్లాడుతూ.. రూ.12 విలువ చేసే ఈ క్యాన్సర్ టెస్టును ఉచితంగా అందజేయడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా 100 పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు సద్ది వెంకటరెడ్డి, యాదగిరిగుట్ట క్లబ్ అధ్యక్షులు దీకొండ వెంకటేష్, అసిస్టెంట్ గవర్నర్ గద్దం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, భువనగిరి సెంట్రల్ క్లబ్ కార్యదర్శి ఫకీర్ కొండల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు దిడ్డి బాలాజీ, కొమ్మిడి రవీందర్‌రెడ్డి, రొటేరియన్స్ డాక్టర్ ఎడ్ల అనిల్‌రెడ్డి ఫిజీషియన్, డాక్టర్ ప్రశాంతి డీజీవో, డాక్టర్ పి.సుమంత్‌రెడ్డి, కంటి వైద్యులు డాక్టర్ చెవ్వరాజ్‌కుమార్ ఫిజీషియన్, ఆర్కే హస్పిటల్ సాధారణ కంటి పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో కోశాధికారి ఎండి.అనీఫ్ మేమన్, క్లబ్ డైరెక్టర్స్ గుమ్మల మల్లేశం, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్పి ఉపేందర్‌రావు, భువనగిరి ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఐటికాల లావణ్య, ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు సిహెచ్ జయశ్రీ, బండారు జయశ్రీ, యాదగిరిగుట్ట క్లబ్ సభ్యులు కైరంకొండ సుధీర్, వీకొండ జోగయ్య, దీకొండ వెంకటేష్, కైరం కొండ సుజాత, మల్లారెడ్డి క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సిబ్బంది పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సంస్థాన్‌నారాయణపురం, మే 18 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. నారాయణపురం మండలంలో గురువారం బిఆర్ఎస్ మండల ఆత్మీయ సమ్మేళనం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ మూడో సారి సైతం వందకు పైగా సీట్లను సాధించి ప్రభుత్వం చేపట్టడం ఖాయమని మాజీ జెడ్పీటిసి బొళ్ల శివశంకర్ అన్నారు. ఈ సమావేశంలో విజయ డైయిరీ చైర్మన్ సోమ భరత్‌కుమార్, గీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.




## ట్రిబుల్ ఆర్ రోడ్డును నిలిపివేయాలని కౌన్సిల్ సమావేశం తీర్మానం

### -హాజరైన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

భువనగిరి, ప్రభాతవార్త :



యాదాద్రి జిల్లాలోని భువనగిరి పరిసర ప్రాంతం నుండి వెళ్తున్న ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని గత కొది నెలలుగా రాయగిరి గ్రామస్తులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించిన విషయం విధితమే. భువనగిరి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన అంజనేయులు అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ రోడ్డుకు పేద ప్రజలు భూములు, గతంలో నేషనల్ హైవేకు కాళేశ్వరం ప్రాజెక్టుకు యాదగిరిగుట్ట రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయామని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సూచనల మేరకు మున్సిపల్ సమావేశంలో ఆర్ఆర్ అలైన్మెంట్ మార్చాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లె రవికి శుభాకాంక్షలు తెలిపిన కృష్ణగౌడ్

వలిగొండ, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర కల్లు గీత (గౌడ) కార్పోరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పల్లె రవిని తన స్వగృహంలో గురువారం మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణ వెంట గంగాపురం కాటంరాజు గౌడ్, కాసుల మల్లేష్‌గౌడ్, కందుల తనేష్‌గౌడ్, పబ్బతి నరసింహాగౌడ్, గంగాపురం జం గయ్యగౌడ్, కాసుల లక్ష్మణ్‌గౌడ్, గంగాపురం వెంకటేష్‌గౌడ్, బండి అశోక్‌గౌడ్, తదితరులు ఉన్నారు.



## అక్రమార్కుల నుండి మున్సిపల్ భూమిని కాపాడాలని మున్సిపల్‌కమీషనర్‌కు ఫిర్యాదు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాత వార్త :



భూధాన్‌పోచంపల్లి మండలంలో మున్సిపల్‌కు చెందిన కోట్ల రూపాయల విలువ చేసే స్థలంను అక్రమ రిజిస్ట్రేషన్ చేసి అక్రమంగా అమ్ముకుని కోట్ల రూపాయలు దండుకున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని మున్సిపల్‌కు చెందిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కార్యాలయం సిబ్బందికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు మాట్లాడుతూ .. ఈ విషయమై మున్సిపల్ కమీషనర్ అందుబాటులో లేని కారణంగా మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, దీనిపై చర్యలు తీసుకోని పక్షంలో భారీ స్థాయిలో పోరాటం చేస్తామని మున్సిపల్ భూమి రిజిస్ట్రేషన్‌ను నిలుపుదల చేసి తిరిగి మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరారు.

## విద్యుత్‌ఘాతంతో పాడిగేదె మృతి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో గురువారం విద్యుత్‌ఘాతంతో కందటి దశరథకి చెందిన గేదె మృతిచెందింది. మృతిచెందిన గేదె విలువ రూ.60వేలు ఉంటుందని గేదె యజమాని సంబంధిత రైతు తెలియజేశారు. కావున గ్రామస్తులు రైతుకు నష్టపరిహారం అందించాల్సిందిగా కోరారు.



# భానుడి భగభగ... చిరు వ్యాపారులు విలవిల

## - వేడి గాలులతో సతమతమవుతున్న ప్రజలు

*నేరేడుచర్లటౌన్ మే 18 ప్రభాతవార్త*





గతంలో ఎన న్నడు లేనివిధంగా భానుడి ప్రతాపానికి వేడి గాలులకు ప్రజలు సతమతమవుతున్నారు. రాత్రి సమయంలో కూడా వేడి తగ్గకపోవడంతో రాత్రి, పగలు ఉక్కపోతతో తల్లడిల్లుతున్నారు. తాగునీరు, వివిధ అవసరాలకు ఉపయోగించే నీరు, రాత్రి, పగలు వేడిగా ఉంటున్నాయి. రిక్షా కార్మికులు, చిరువ్యాపారులు, తోపుడుబండ్ల వ్యాపారులు, వీధివ్యాపారులు తీవ్రమైన ఎండకు, వేడిగాలులకు విలవిలలాడిపోతున్నారు. ఉదయంనుండే వేడితో కూడినవాతావరణం, ఉక్కపోత ఉండటంతో ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. చిరువ్యాపారులు, కూలీలు, హమాలీ వర్కర్లు రోజులో తమకువచ్చిన ఆదాయం శీతల పానీయాలకే వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక ్తం చేస్తున్నారు. అసలే వ్యాపారాలు సరిగా లేక ఇబ్బంది పడుతుండగా ఎండవేడిమికి వినియోగదారులు రాకపోవడంతో దుకాణాలు వెలవెలపోతున్నాయి. ఒకవైపు ఎండవేడిమికి, మరొకవైపు వినియోగదారుల రాక, మధ్యాహ్న సమయంలో దుకాణంలో కూర్చోలేక పోతున్నామని పలువురు దుకాణదారులు వాపోయారు. రోహిణి కార్తె ప్రవేశించకముందే గతంలోఎన న్నడు లేనివిధంగా ఎండ వేడిమి ఉందని, రోహిణి ప్రవేశం తర్వాత ఇంకా ఎలా ఉంటుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. శీతలపానీయాల దుకాణాలు, కొబ్బరిబోండాల విక్రయ దుకాణాలు మాత్రం సందడిగా కనిపిస్తున్నా యి.

# క్రీడా పోటీల ద్వారా నైపుణ్యం పెంపొందుతుంది

*నేరేడుచర్లటౌన్ మే 18 ప్రభాతవార్త*

క్రీడా పోటీల ద్వారానే క్రీడాకారుల్లో నైపుణ్యం పెంపొందుతుందని జడ్పిటిసి రాపోలు నర్సయ్య, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, వైస్ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణలు అన్నారు. నేరేడుచర్లలో గత మూడురోజులుగా నిర్వహించిన మండలస్థాయి సిఎం కప్ క్రీడాపోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం సాయంత్రం స్థా నిక మండలపరిషత్ ఆవరణలో బహుమతుల ప్రదానం, సర్టిఫికెట్లు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత ్సహించేందుకు ప్రభుత్వం సిఎం కప్ క్రీడాపోటీలను నిర్వహించిందన్నారు. మండల స్థాయి పోటీలలో నైపుణ్యం ప్రదర్శించి గెలుపొందిన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ క్రీడా ప్రదర్శన ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకరయ్య, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నవీన్‌కుమార్, మండల విద్యాధికారి చత్రునాయక్, గ్రంధాలయ అభివృద్ధి కమిటిచైర్మన్



గుర్రం మార్కండేయ, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, ఎంపివో విజయకుమారి, సహకార సంఘం చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్, సర్పంచ్‌లు పల్లెపంగు నాగరాజు, తాటికొండ అమృతారెడ్డి, వివిధ గ్రామాల సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పీఈటిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శపాఠశాలలో ఇంటర్ అడ్మిషన్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి

*గరిడేపల్లి, మే 18, ప్రభాతవార్త*

మండలంలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఈనెల 25వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరంకోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్స్‌పాల్ ఐతరాజు సుధాకర్ గురువారం తెలిపారు. విద్యార్థులు అడ్మిషన్ అవసరమైనవారుడబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణమోడల్ స్కూల్స్.కామ్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరా రు. ఇంటర్ ప్రథమసంవత్సరంలో ఎంపిసి,బైపిసి,ఎంఇసి, సిఇసిలకు సంబంధించి ప్రతి గ్రూప్‌లో 40 సీట్ల చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయని తెలిపారు. పదవతరగతి లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక ప్ర క్రియ ఉంటుందని ఈఅవకాశాన్ని విద్యార్థులందరు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలి

*బీబీనగర్, మే 18 ప్రభాతవార్త*



అప్పులు చేసి ఆరుకాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్లోకి తీసుకెళ్లి తూకం వేయించి వచ్చే డబ్బులతో అప్పులు తీర్చుకుందాం అనుకున్న రైతుల కంట్లో కారం చల్లే విధంగా రైస్ మిల్లర్లు దోపిడికి పాల్పడుతున్నారని, వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని సిపిఎం జల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి బండారు శ్రీరాములు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక గూడూరు గ్రామంలో పిఎసిఎస్‌ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు సందరి ్శంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లర్ల దోపి బాగా పెరిగిపోయిందన్నారు. ధాన్యం రంగు మారిందని, బియ్యం శాతం తక్కువ ఉందని, తేమ శాతం అధికంగా ఉందని కుంటి సాకులు చెబుతూ రైతులను నిలువుదోపిడి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్ణ యించిన తూకం కాకుండా రెండు, నుంచి మూడు కిలోల వరకు మోసం చేస్తూ తూకాలు వేస్తున్నారన్నారు. ఈ విషయంపై వెంటనే ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు స్పందించిన రైతులకు న్యాయం చేయాలన్నారు. గూడూరు సహకార సంఘం కొనుగోలు కేంద్రానికి గత పది రోజుల నుంచి లారీలు రావడం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా రైతులకు మిల్లర్లు మోసం చేస్తున్నారన్నార.సిపిఎం మండల నాయకులు ఎల్లంల సత్యనారాయణ, కిరణ్, రైతులు వనం సత్యనారాయణ, గడ్డం నరేందర్‌రెడ్డి, నరూరి రాజు, నోముల బాల్‌రెడ్డి, కుశంగుల కృష్ణ

## విఓఎలసమస్యల్కుపరిష్కరించాలి



*మిర్యాలగూడ రూరల్, మే 18 ప్రభాతవార్త*

విఓఎల సమస్యలు పరిష్కరించాలని సిఐటియూ రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం మిర్యాలగూడ పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సమాఖ్యలకు రైతులకు సేవలు అందిస్తున్న విఓఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఓఏ మండల అధ్యక్షులురాలు కప్పల లక్ష్మి, నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, రాంమూర్తి, సత్యనారాయణ, రామారావు, నాగేశ్వర్‌రావు. విఓఏ సంఘం ఉపాధ్యక్షులు మట్టపల్లి చంద్రశేఖర్‌గౌడ్, కార్యదర్శి బంటు చంద్రకళ, కోశాధికారి భాణోతు జాన్, సుహాసిని, ప్రవీణ్, షారమ్మ, లక్ష్మణ్, నాగమణి, సైదమ్మ, సుజాత, ధైద

## నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి


*మిర్యాలగూడ క్రైం, మే 18 ప్రభాతవార్త*



నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ,పిజి కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలను అమె ప్రారంభించారు. అనంతరం అమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయను అమె అభినందించారు. ఎంఎస్ఎన్ ల్యాబ్, పేటియం, ఎస్బిఐలైఫ్‌ల అధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన జాబ్‌మేళాకు 200లకు పైగా అభ్యర్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ ధనుంజయ తెలిపారు. తమ కళాశాలలో చదువుతో పాటు ఉపాధి అవకాశాలను చూపుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పారా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ, అయా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి మే 18 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్ర త్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో శృంగేరీ ఆధ్వర్యంలో వైభవంగా వేద సమ్మేళనం





**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో వేద సమ్మేళనాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌లో దక్షిణామ్నాయ శ్రీశారదా పీఠం శృంగేరీ జగద్గురువు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థస్వామి, శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి ఆదేశాలతో నిర్వహించిన వేద సమ్మేళనాన్ని ఆస్థానచారి అప్పాల భీమాశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వేద సమ్మేళనం తెలుగు రాష్ట్రాలలో నుండి సుమారు 150 మంది పండితులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శృంగేరీ జగద్గురు మహా సంస్థాన్ ధర్మాత్మా డాక్టర్ యజ్ఞ సుబ్రమణ్యం, ఆచార్య కేఎస్ఎస్ అవధాని, రాధాకృష్ణశర్మలు పాల్గొన్నారు.

# ఆగస్టులోగా సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పూర్తి చేయాలి

**- పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు టైం స్ట్రక్చర్ ప్రేమ్ చేయాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, మే 18, ప్రభాతవార్త:** సిరిసిల్ల పట్టణంలో నిర్మాణంలో ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను ఆగస్టులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం సిరిసిల్ల పట్టణంలో 61.25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 19.10 ఎంఎల్‌డి సామర్థ్యం గల సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ అన్ని విభాగాల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతతో పనులను పూర్తి చేయలన్నారు. రంగుల అద్దకం తరువాత వచ్చే ద్రవ వ్యర్థాలను కూడ ట్రీట్ చేసేలా చూడలన్నారు. ప్లాంట్ పనులను రానున్న రెండు నెలల్లో పూర్తి చేసి ఆగస్టు మాసంలో అందుబాటులోకి తేవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్ వరంగల్ ఎస్ఈ ఎన్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సంపత్‌రావు, డిప్యూటి ఎఈ తిరుపతి, తహసీల్దార్ విజయ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్, టెక్నికల్ ఇంజనీర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- ఈనెల 19,21,22 తేదీల్లో పరీక్షలు**

**- నిబంధన ప్రకారం పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి**

**- అభ్యర్థులు సమయపాలన పాటించాలి - జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈనెల 19వ తేదినా జరుగనున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ అలాగే ఈనెల 21,22వ తేదిల్లో జరుగనున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) వ్రాత పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదినా జరగనున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ వ్రాత పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ పరీక్ష నిర్వహణకు జెఎన్టీయు కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ నాచుపల్లి, కొండగట్టు, కొడిమ్యాల జగిత్యాల 505501 కేంద్రంలో జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షకు 100 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 21,22 తేదీల్లో నిర్వహించనున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) పోస్టులకు కూడా 100 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు, వారికి కూడా సమయాలు పైన తెలిపిన విధంగానే ఉంటాయని అన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుటకు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తహశీల్దార్‌లకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్నటువంటి జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు అందజేయాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి చెప్పారు. అత్యవసర వైద్య సేవలకు ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంటెంట్‌కు తెలిపారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను పరీక్షకు సకాలంలో చేరేలా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయుటకు ఆర్టీసి అధికారులకు శాంతి భ్రదతలకు గాను తగినంత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయుటకు సంబందిత శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అలాగే ఇన్విజిలేటర్ విధులు నిర్వహించు సిబ్బంది ఎవ్వరూ పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, క్యాలిక్యూలేటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతి లేదని చెప్పారు. నిశిత పరిశీలన తదుపరి మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని చెప్పారు. విద్యార్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనలు తుచా తప్పక పాటించాలని పేర్కొన్నారు.



# తిమ్మాపూర్ సర్కిల్ ఆఫీస్ తనిఖీ చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా డిఐజి రమేష్ నాయుడు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా డిఐజి రమేష్ నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. డిఐజి రమేష్ నాయుడు ఆఫీస్ రికార్డులను, క్రైమ్ ఫైళ్ళను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసి సిఐ ని, సిబ్బందిని అభినందించారు. సిబ్బంది యోగక్షేమాలను తెలుసుకుని ఆఫీస్ పరిసరాలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. డిఐజి తో పాటు సిపి సుబ్బారాయుడు, కరీంనగర్ రూరల్ ఏసిపి టి. కరుణాకర్ రావు, ఎల్ఎండి ఎస్ఐ ప్రమోద్ రెడ్డిలు ఉన్నారు.



# జెఎన్టీయులో డ్రగ్ ఇన్స్పెక్టర్ పోస్టు కోసం సిబిఆర్టీ పరీక్ష

**- సిబిఆర్టీ (కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్) పద్ధతిలో ఎగ్జామ్**

**- పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు రావాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సిబిఆర్టీ (కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్) పద్ధతిలో ఈనెల 19న జగిత్యాల జిల్లాలోని కొండగట్టు జెఎన్టీయులో డ్రగ్ ఇన్స్పెక్టర్ పోస్ట్ కోసం సిబిఆర్టీ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారని తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు విడతలుగా జరుగుతుందని ఆమె తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ పోస్ట్ కోసం సిబిఆర్టీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. అభ్యర్థులు ఉదయం పూట జరిగే పరీక్షకు ఉదయం 9.30 గంటల వరకు మధ్యాహ్నం పూట జరిగే పరీక్షకు మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి వచ్చి ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# సామూహిక ఇంకుడు గుంత నిర్మాణం పనులను ప్రారంభించిన ఆడిషనల్ కలెక్టర్



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మేజర్ గ్రామపంచాయతీలోని బిసి కాలనీలో నిర్మించతలపెట్టిన సామూహిక ఇంకుడు గుంత (కమ్యూనిటి సోప్ ఫిట్) నిర్మాణం పనులను జగిత్యాల జిల్లా ఆడిషనల్ కలెక్టర్ మంద మకరంద్, స్థానిక సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని అంతేకాకుండా ప్రతి ఒక్కరు ఇంటి వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని అన్నారు. అనంతరం ఆయన కంపోస్ట్ షెడ్డును సందర్శించి తడి, పొడి చెత్త వేరు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఎరువుల తయారీ విధానం దాని వలన ఉపయోగాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ తో పాటు డిఆర్‌డివో పిడి లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు, మల్యాల ఎంపిడివో వెంకటేశం, ఎంపివో వాసవి, ఏపివో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గుండేటి రవీందర్ పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఔదార్యం

**- చిన్నారి వైద్యంపై స్పందించిన మంత్రి కొప్పుల**



**ఎండపల్లి,ప్రభాతవార్త:** నీలోఫర్ వైద్యులలో ఫోన్‌లో సంప్రదించిన మంత్రి చిన్నారి గుండె ఆపరేషన్‌కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 54 రోజుల చిన్నారి ఆరోగ్య సమస్య రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కదిలించింది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఇప్పల కమలాకర్, మమత దంపతులు తమ కుమారుడికి గుండె సంబంధించిన వ్యాధి చికిత్స చేసుకోలేక తీవ్ర ఆవేదనతో మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గురువారం నాడు చిన్నారిని తీసుకొని హైదరాబాద్ లోని మంత్రుల నివాస ప్రాంగణంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిశారు. చిన్నారి ఆరోగ్య సమస్యపై స్పందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ హైదరాబాద్‌లోని నీలోఫర్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌తో వారి సమక్షంలోనే ఫోన్‌లో మాట్లాడారు. చిన్నారికి వెంటనే అత్యవసర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవసరం అయిన అయితే ఆపరేషన్ చేయాలని సూచించారు. వెంటనే కార్యాలయ సిబ్బందిని వారి వెంట నీలోపర్ ఆసుపత్రికి ఇచ్చి పంపించారు. చిన్నారి వైద్యంపై మంత్రి స్పందించిన తీరుతో ఆ దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారికి వచ్చిన గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న తమకు మంత్రి ఇచ్చిన భరోసా ధైర్యాన్ని ఇచ్చిందని ఆ దంపతులు చెప్పారు. తమ చిన్నారికి వైద్య సేవలు అందించేందుకు అడగగానే సహకరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.